SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

	రు	పై
పోలు చందా	19	25
అర్ధ సంవత్సర చందా	9	62
3 నెలలు చందా	4	80

భారతి (సారస్వత మాసపత్రిక)

పోలు చందా	12	00
అర్ధ సంవత్సర చందా	6	00
విడిప్రతి	1	00

ఆంధ్రపత్రిక

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 190

విజయవాడ, మంగళవారం 11.10.1966 THE ANDHRA PATRIKA DAK **** 6 పుటలు : 10 పైసలు

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone 3347
Grams. Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్. పార్కు రోడ్, విజయవాడ-1

పూనా-వాస్కో ఎక్స్‌ప్రెస్‌కు మీరజ్ వద్ద ప్రమాదం: 9 మంది మృతి

61 మందికి గాయాలు తగిలినట్టు తొలి వార్తలు

విజయవాడకు బియ్యం సరఫరా

సబ్ కలెక్టరు ప్రకటన

విజయవాడ, అక్టోబరు 10 : కృష్ణా జిల్లాలో బియ్యం సరఫరా విషయమై విజయవాడ సబ్‌కలెక్టరు శ్రీ ఎం. ఎస్ రాజాజి లూనిధంగా ప్రకటిస్తున్నారు :

"జిల్లా ఆహార సలహా సంఘం మామూలు సమావేశం తి. 8—10—66 న జరగింది. అంతకుముందు జరిగిన మూడు సమావేశాలలో లాగానే ఆహార కార్పొరేషన్ వారి బియ్యం మార్కెటులో ఆమ్మించకూడదని సర్వసభాభిప్రాయం వ్యక్తం అయింది.

ఆహార కార్పొరేషన్‌ద్వారా సరఫరా అయే బియ్యంధర రాష్ట్రానికంతకు ఒకేవిధంగా ఉండేట్టు నిర్ణయింపబడటంతో, మిల్లర్ల నుండి సరఫరా అయే బియ్యంకన్నా, ఆహార కార్పొరేషన్ బియ్యంధర హెచ్చుగా ఉంది మిల్లర్లలో వరకు తక్కువగా ఉన్నందునే ఆహార కార్పొరేషన్‌ద్వారా బియ్యం సరఫరా చేయాల్సి వచ్చింది. గతవారంలో చేసిన ధాన్యం రెక్విజిషన్ కారణంగా కొంతసరుకు లభించటంవల్ల చిల్లర బియ్యం దుకాణాలకు అమ్మడం మిల్లర్ల మండే సరఫరా బియ్యం సరఫరా చేయటానికి నిశ్చయింపబడింది.

ఆహార నెలలో రెండవ టోకు ధరలద్వారా బియ్యం సరఫరా చెయాలని తీసుకున్న నిర్ణయం, ధరలు తగ్గించటంకోసం పురలో వినపడింది.

మిల్లర్ల వద్దనుండి సరఫరా చిల్లర వర్తకులకు సరఫరాచేసే ప్రస్తుత ఏర్పాటు లూ నెల రెండవపక్షంలో ప్రారంభమవుతుంది."

వంతెనపనుంచి ఒక బోగీ బోల్తా
పట్టాలుతప్పిన బోగీలు మూడు

హుబ్లీ డివిజన్‌లోని బెల్లాం మిరాజ్ స్టేషన్‌లోని మిరాజ్ జైనాల్ స్టేషన్‌లమధ్య నేటిఉదయం 4గంజాన్ పూనా వాస్కో ఎక్స్‌ప్రెస్ రైలుకు జరిగిన ఒక ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది మరణించారనీ, 61 మంది గాయపడ్డారని ఇక్కడి దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయానికి సమాచారం అందింది

హైదరాబాద్, అక్టోబరు 10

ఈ ప్రమాదం నేటి ఉదయం 4—50 గంటలకు జరిగింది

ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి ఈ రైలు ఇంజన్ తర్వాత గల రెండు బోగీలు తల్లక్రిందులయ్యాయి. వీటిలో ఒకటి ఒకవంతెనక్రింద పడిపోయింది. మరో మూడు బోగీలు, ఇంజను, టెండర్ (బొగ్గుపెట్టె) పట్టాలు తప్పాయి.

ఈ ప్రమాదం జరిగిన స్థలానికి మీరాజ్ మెడికల్ ఆఫీసర్ తో పాటు కొంతమంది రైల్వే డాక్టర్లు కూడా వెళ్లారు. గాయపడిన వారికి అవసరమైన మెడికల్ ఆఫీసర్ ప్రథమ చికిత్సచేశారు. అవసరం గాయ పడినవారిని మిరాజుకు తీసుకు వచ్చి, వీలైన ఆసుపత్రిలో చేర్చారు.

సంగ్లీ జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, మిరాజ్‌లోని సివిల్ ఆసుపత్రి సివిల్ సర్జన్ కూడా రైలు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లారు.

ప్రమాదం జరిగిన వెంటనే హుబ్లీనుంచి, మీరాజ్ నుంచి మెడికల్ వాన్‌లతో బ్రేక్ డౌన్ రైళ్లను పంపారు డివిజనల్ మెడికల్ ఆఫీసరు, ఇతర రైల్వే అధికారులతో హుబ్లీ డివిజనల్ సూపరింటెండెంట్‌రైలుప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళారు

సికింద్రాబాదు నుంచి చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసరు, చీఫ్ కమర్షియలు సూపరింటెండెంట్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్, ఇతర ఉద్యోగులతో కలిసి జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. జోషీ ఈ లోజా ఉదయం ప్రత్యేక చార్టర్డ్ విమానంలో రైలు ప్రమాదంజరిగిన ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు.

బెంగుళూరులోని రైల్వే భద్రత అదనపు కమిషనరు శ్రీ వి. వెంకట్రామయ్య లూ నెల 12 వ తేదీ ఉదయం 10గంటల నుంచి మిరాజ్ స్టేషన్‌లో లూ ప్రమాదంపై దర్యాప్తు జరుపుతారని ఇక్కడి రైల్వే అధికారులు తెలిపారు.

—o.o—

బోంబాయిపద్ద రైలు ప్రయాణీకుల దౌర్జన్యం

కి రైలును రద్దుచేసినందుకు నిరసనగా

మొదటి తుగతి రైలుపెట్టె దగ్ధం

బొంబాయి అక్టోబర్ 10 విరార్ వెళ్ళే ఎలక్ట్రిక్ రైలుకు చెందిన మొదటి తరగతి పెట్టె నొకి దానిని నేటి ఉదయం జేసినిరోడ్ స్టేషన్ వద్ద ప్రయాణికులు తగులబెట్టారని ఇక్కడి పశ్చిమరైల్వే కార్యాలయం విడుదలచేసిన పత్రికాప్రకటనలో తెలిపారు

ఈ రైలు జేసన్‌రోడ్ స్టేషన్ అవుటర్ సిగ్నల్‌వద్ద నిలబడి ఉండగా ఈ సంఘటన జరిగింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు విరార్‌నుంచి చర్చ్‌గేట్ వెళ్లే విరారు ఎలక్ట్రిక్ రైలును బొంబాయికి ఉత్తరంగా వంతెన మైళ్లదూరంలోనిజేసిన్‌రోడ్‌స్టేషన్ వద్ద రైలుపట్టాలపై అడ్డంకులుపెట్టి ప్రయాణికులు ఆపుచేశారు అంతకుముందు గల రైలునొకదానిని రద్దుచేసినందుకు, మరొక రైలు ఆలస్యంగా బయలుదేరినందుకు నిరసనగా వారి పనిచేశారు అధికారుల చర్యకు ప్రయాణికులు కోపంచెంది ఈ పనిచేశారు

ఈ రోజు ఉదయం విరార్ స్టేషన్‌వద్ద సిగ్నల్ ఆమకోకుండా పాడవడంవల్ల, విరార్ చర్చ్‌గేట్ కిరారు ఎలక్ట్రిక్‌రైలు)70 అప్) మ ధర్మరద్దుచేయవలసి వచ్చింది. మరో రైలు)78 అప్) వదిహేను నిముషాల. ఆలస్యంగా బయలుదేరింది. ఒక రైలును రద్దుచేయడానికి, మరో రైలుఆలస్యంగాబయలుదేరడానికి గల కారణాన్ని బౌడ్‌స్పీకర్లద్వారా ప్రయాణికులకు తెలియజేసినప్పటికీ, జేసన్‌రోడ్‌స్టేషన్ వద్ద ప్రయాణికులు రైలుపట్టాలకు అడ్డముగా సీసర్లు, రైలుపట్టాలు మీదలున్న వాటిని అడ్డంగా పెట్టి 78 అప్ రైలును ఆపుచేశారు.

9 నిముషాల అనంతరము ఈ రైలును నైగాంవరకే వెళ్ళనిస్తారు. కాని అక్కడ రైలు పట్టాలపై అవరోధాలను పెట్టి,మళ్లీ,రైలును ఆపుచేశారు.

ఆ ప్రాంతంలో శాంతిభద్రతల రక్షణకు జాగ్రత్త తగినంతమంది పోలీసులును, రైల్వే రక్షక దళాలను పంపారు.

పట్టాలపై అవరోధాలను ఉదయం 10.10 గంటలకు పూర్తిగా తొలగించారు రెండవవాట మరో గంటన్నరలో తొలగించారు. ఆ తర్వాత శివారు రైళ్లు మామూలుగా ప్రయాణాలు సాగిస్తున్నాయి.

ఈ సంఘటనలన్నీ నేరుగా జరిగే ప్రయాణాలకు ఎలాంటి ఆటంకం కలుగలేదని రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఎన్నికల పొత్తుకు పి. ఎస్. పి. షరతు

లక్నో, అక్టోబర్ 10 ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయమండలివారు ప్రజాస్వామ్యం సోషలిజం పట్ల విశ్వాసం లేని ప్రతిపక్షాలతో ఎట్టిపరిస్థితులలోనూ పొత్తు పెట్టుకోవడం జరుగదని పేర్కొన్నారు.

నిన్న జరిగిన మండలి సమావేశంలో ఎన్నికలలోగాని, ఎన్నికలముందుగాని సంయుక్తంగా కలసి ప్రచారం చేయమని, ఎన్నికల తరువాత మిశ్రమ మంత్రివర్గంను ఏర్పాటు చేయమని పేర్కొన్నారు.

తగినంత బలం ఉన్నచోటనే పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని నిశ్చయించారు ముక్కోణపు పోటీలు, బహుముఖ పోటీలు నివారించడానికి ఈ నిర్ణయం కైకొన్నారు

...క్సికో అఘాతంలో తుఫాను నౌకమునక

మెక్సికోసిటీ, అక్టోబర్ 10 . యుకాటన్ తీరానికి కొంత దూరంలో సముద్రంలో మెక్సికోలో చిక్కుకున్న ఒక నౌక నీటమునిగి పోయినట్లు సమాచారం చేరింది ఈ నౌకలో 65 మంది ఉత్తర అమెరికన్లు ఉన్నారు

సహాయ కార్యక్రమాలకోసం, మెక్సికో రక్షణ దళాలహెలికాప్టర్లను,సముద్రతీర రక్షణ దళాలను ప్రభుత్వం హుటాహుటినపంపింది.

ఉత్తర వియత్నాం: ఉత్తర వియత్నాంపై చైనా విమర్శ

రష్యా,అమెరికా,సమితి ప్రధాన కార్యదర్శి లాలూచీ పడ్డారట

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 10 వియత్నాంపై ఇటీవల వచ్చిన శాంతిప్రతిపాదనలను వియత్నాం ప్రజలు ఆమోదించబోరని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక పీపుల్స్‌డైలీ నేడు పేర్కొన్నది.

పీపుల్స్ డైలీ ఈ విషయమై సంపాదకీయాన్ని వ్రాస్తూ అమెరికన్ సామ్రాజ్యవాదులు, రష్యా సిద్ధాంత విద్రోహులు, సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్‌తో ఈ వియత్నాం వ్యవహారాలలో లాలూచీపడి, అమెరికన్ బాంబింగ్ నిలుపుదలకు సంబంధించిన హామీలను ఎరగా చూపుతున్నారని ఆరోపించింది.

థాంట్ పదవీకాలం పొడిగింపు సమస్య

ఈ నెల 27 న భద్రతామండలి సమావేశం

న్యూయార్క్, అక్టోబర్10. ప్రస్తుతం కొనసాగుతున్న సమితి సర్వప్రతినిధి సభ డిసెంబరు 20వ తేదీన ముగిసేవరకు, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పదవీకాలాన్ని పొడిగించే ప్రతిపాదనను అంగీకరించేందుకు భద్రతా మండలి ఈ నెల 27 వ తేదీన, బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్టన్ అధ్యక్షతను సమావేశం కాగలదని భావిస్తున్నారు.

భారతీయ తత్వ మహాసభ వచ్చే డిసెంబరు 8 నుండి 11వ తేదీవరకు జోద్‌పూర్‌లో జరుగనుందని మహాసభ కార్యదర్శి శ్రీ ఎ కె. పణిందార్ ప్రకటించారు.

వీధులకెక్కడం విద్యావంతులకు తగదు

విద్యార్థులకు ప్రధాని ఇందిరాగాంధీ హితవు

విద్యార్థులు ప్రతి విషయానికి వీధులకెక్కే అలవాటును విడనాడాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

ఇలా వీధులలో అల్లర్లు చేయడం విద్యావంతులయిన వారికి తగినదని అని అమె అన్నారు

ఉత్తరబెంగాల్ విశ్వవిద్యాలయం ద్వితీయ వార్షిక స్నాతకోత్సవ సభలో శ్రీమతి గాంధి ప్రసంగించారు. విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఎంతలయిన వారికి తగినదని అని అమె అన్నారు

తులు సభకు అధ్యక్షతవహించారు. ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రభుత్వ సభకు హాజరయ్యారు.

లోక్‌సభకు శ్రీ విశ్వనాథం పోటీ చేసే సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్ నుండి తాము లోక్‌సభకు పోటీ చేయవచ్చునని శాసనసభలోని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ కొన్నేటి విశ్వనాథం నేడు మామవగా తెలియజేశారు. అంతే తాము యింతవరకు ఎట్టి నిర్ణయం కైకొనలేదనికూడా ఆయన చెప్పారు.

నేటి పురుయం గ్రూప్‌క్లబ్‌లో "వాస్తవ సార్వత్రిక ఎన్నికలు ప్రతిపక్షాల బాధ్యత" అనే విషయంపై శ్రీ విశ్వనాథం ప్రసంగించారు. శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరింతగా స్వయంపాలనం దక్కుటకు వీలుగా ప్రతిపక్ష సభ్యులుగా తాము లోక్‌సభకు పోటీ చేయాలని తమ మిత్రులు కొందరువత్తిడి చెస్తున్నారని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలకు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 10 : దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసును అధికారంనుండి తొలగించడానికై పటిష్టమైన ప్రతిపక్షాల నిర్మాణానికి కృషిచేయాలని శాసన సభలోని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ కొన్నేటి విశ్వనాథం నేడు విజ్ఞప్తిచేశారు.

'ప్రతిపక్షాలు ఒకచోటసమావేశమై, ఏ పార్టీ సిద్ధాంతాలకు విఘాతం కలుగని రీతిలో ఎన్నికల కార్యక్రమం రూపొందించుకొనవలసిన సమయం ఆసన్నమైంది. కాంగ్రెసు అనుసరిస్తున్న లోపభూయిష్టమైన విధానాలవలన ప్రజలలో అసంతృప్తి నానాటికీ పెరిగిపోతున్నది సమాజాభివృద్ధి పేరిట తమ వ్యక్తులు శ్రీయస్సుకే కాంగ్రెసు పాటుపడుతోంది' అని శ్రీ విశ్వనాథం విమర్శించారు

స్వాతంత్ర్యసమరంనాటి అగ్రశ్రేణి నాయకులు కొందరిలోగల నిజాయితీ నానాటికీ తగ్గిపోతున్నది. కాంగ్రెసును ఆశ్రయించుకుని ఉన్నవారు లోగడ తాము చేసిన వాగ్దానాలను అధికారంలోకి రాగానే మర్చిపోతున్నారు. అందుచేత ఇక కాంగ్రెసును అధికారంలో ఉండనిస్తే నిజాయితీకి, సత్ప్రవర్తనకు చోటు ఉండదు అని శ్రీ విశ్వనాథం విమర్శించారు.

పదిహేను సంవత్సరాలనుండి ప్రతిపక్షాలు కాంగ్రెసును వోడించలేకపోవటానికి కారణం ప్రతిపక్షాలమధ్య సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటమే దానివలన కాంగ్రెసుకు మెజారిటీ లభిస్తూ వచ్చింది. దీనిని గమనించి ప్రతిపక్షాలు కనీస కార్యక్రమాన్ని ఏర్పరచుకొని కాంగ్రెసును వోడించాలని శ్రీ కొన్నేటి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుకంటే విశిష్టంగా ప్రతిపక్షాలు ప్రజాసేవను చేయగలవనే విశ్వాసాన్ని శ్రీ విశ్వనాథం వ్యక్తంచేశారు.

తాము అధికారంలో లేకపోతే చైనా రష్యాలు భారతీయ కమ్యూనిస్టులనే భ్రమను కాంగ్రెసు ప్రజలకు కలిగించింది. దానిని తొలగించడానికి ప్రతిపక్షాలు కృషిచేయాలి. గతంలోవలె ఇకపోటుబడి నిర్లక్ష్యంగా ప్రవర్తించరాదని కాంగ్రెసు జాగ్రత్తగా మెలిగేటట్లు ప్రతిపక్షాలు వ్యవహరించాలని ఆయన అన్నారు.



ఉత్తర వియత్నాం ప్రధాని పామ్ వాన్ డాంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రతినిధి బృందం ఈ నెల 7 వ తేదీన న్యూఢిల్లీ నుంచి బయలుదేరి వెడుతున్నప్పుడు విమానాశ్రయంలో కేంద్రమంత్రులు శ్రీ జి.ఎస్. పాఠక్, ఎ.ఎం. థామస్ ఆయనకు వీడ్కోలుచెబుతున్నదృశ్యం

కాంగ్రెస్ టికెట్లకోసం 850 దరఖాస్తులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబర్ 10

పార్టీ ఎన్నికలలో లోక్‌సభకు, శాసనసభకు పోటీ చేయడానికి కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ, నేటి మధ్యాహ్నం మూడు గంటలవరకు దాదాపు 850 దరఖాస్తులు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చాయి.

ఈ వేల దరఖాస్తులు దాఖలు చేసినవారిలో విలయల్పాడు నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేయడానికి ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, మెదక్ శేరా హైదరాబాద్ నియోజకవర్గాలనుంచి లోక్‌సభకు పోటీచేయడానికి మాజీ గవర్నరు శ్రీ బూర్గులరామకృష్ణారావు,రాపూరు నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేయడానికి వ్యవసాయమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, దోన్నకల్ నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీ చెయడానికి ఆహారమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి, గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీ చేయడానికి కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఉన్నారు.

గుంటూరు ఒకటవ నియోజకవర్గంనుంచి శాసనసభకు పోటీచేయడానికి శ్రీ పదింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు దరఖాస్తు చేశారు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి పోటీచేయడానికి శ్రీయుతులు జి. సి కొండయ్య, అనెం సంజీవరెడ్డి (ప్రస్తుత శాసనసభ్యులు) దరఖాస్తులు దాఖలు చేశారు.

శ్రీ రేపాల దశరథరామిరెడ్డి, శ్రీమతి విమలాదేవి అల్లూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీచేసేందుకు దరఖాస్తు చేశారు.

ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెసు సమావేశకర్త శ్రీ చేగిరెడ్డి బాలిరెడి గిద్దలూరు,నూర్కాపురం నియోజకవర్గాల నుంచి శాసనసభకు పోటీచేయడానికి దరఖాసు యిచ్చారు.

నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రస్తుత సభ్యులు శ్రీయుతులు బి. అంజప్ప, ఎం. నారాదాసు దరఖాస్తులు చేశారు. మిర్యాలగూడా లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసేందుకు శ్రీ జి. అంజయరెడ్డి, నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేసేందుకు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, శ్రీ కాంచనపల్లి వెంకటరామారావు, నంద్యాల లోక్‌సభ స్థానానికి శ్రీమతి యశోదాదేవి, శ్రీ పి. వెంకటసుబ్బయ్య, హిందీ శామ్యూల్ హైదరాబాద్‌జిల్లా లోక్‌సభ స్థానానికి శ్రీమతి సంగం లక్ష్మీబాయి, రాజమండ్రి లోక్‌సభ స్థానానికి శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, ఎన్. బి. పి. కె. సత్యనారాయణరావు, ఎస్. పి. పి. రెడి, డాక్టర్ తోలేటి కనకరాజు దరఖాస్తులు చేశారు

శ్రీమతి పార్థసారథి మృతి

న్యూయార్క్, అక్టోబరు 10 : దక్షిణరాజ్య సమితిలో భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి సతీమణి శ్రీమతి సరోజ్ పార్థసారథి నేడిక్కడ మరణించారు. ఈమె వయస్సు 54 సంవత్సరాలు.

శ్రీమతి పార్థసారథి గుండెజబ్బు కారణంగా గత అయిదు వారాలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమె నిద్రలో నేడు మరణించారు.

శ్రీమతి సరోజ తొలుత మద్రాసులోను, ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోను విద్యాభ్యాసం చేశారు. ఈమె ఆక్స్‌ఫర్డ్‌మండి తత్వశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీ పొందారు.

విద్యాభ్యాసం అనంతరము ఈమె మద్రాసు యూనివర్సిటీలో ఆంగ్ల శాఖలో కొంతకాలం పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1960నుండి 66 వరకు రాజ్యసభ సభ్యురాలుగాకూడా ఉన్నారు.

'ఉత్తర వియత్నాంపై దురాక్రమణ తలంపు లేదు'

అమెరికా రక్షణ మంత్రి స్పష్టీకరణ

సైగాన్, అక్టోబరు 10

ఉత్తర వియత్నామ్‌ను దురాక్రమణ చేయడమన్న ప్రశ్నే లేదని అమెరికా రక్షణమంత్రి రాబర్టు మెక్‌నమారా నేడిక్కడ స్పష్టం చేశారు

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా యుద్ధకృషిని పరిశీలించేందుకుగాను నాలుగురోజుల పాటు పర్యటించడానికి ఆయన నేడిక్కడకు వచ్చారు.

సైగాన్ విమానాశ్రయంపద్ద, అమెరికా రాయబారి హెన్రీ కాబట్‌లాడ్జ్, వియత్నామ్‌లో అమెరికన్ సైన్యాల ప్రధానాధికారి జనరల్ విలియమ్ వెస్ట్‌మోర్‌లాండ్‌లు, మెక్‌నమారాకు స్వాగతమిచ్చారు.

అమెరికా రక్షణ మంత్రి రాక సందర్భంలో సైగాన్ నగరంలోను, పరిసరాలలోను గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సైగాన్‌లో పోలీసుబలగాన్ని రెట్టింపు చేసినట్లు పోలీసు అధికారి ఒకరు తెలియజేశారు.

శ్రీ మెక్‌నమారా పత్రికలవారితో మాట్లాడుతూ, ఉత్తరవియత్నామ్‌పై దురాక్రమణ చేయడం తమ ఉద్దేశ్యం కాదని, విప్లవిక మండలానికి దక్షిణంగావున్న ప్రాంతాన్ని తనిఖీ చేసేందుకు తానిక్కడకు వచ్చానని, విప్లవిక మండలానికివెళ్లే ఉద్దేశ్యం తనకు లేదని తెలియజేశారు

ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హెలికాప్టర్ స్కైలట్ల సమస్య తీవ్రమైనదిగా తాను భావించడం లేదని చెప్పారు

తమ గడువు ముగిసిన వెంటనే సైనిక దళం నుండివైదొలగాలనేకమంది సైనికులు కోరుతున్నారని ఒక విలేఖరి చెప్పగా, మెక్‌నమారా సైనికులు ఈవిధంగా పేర్కొన్నారు.

సంగీత నాటకాల్లో అఖిలభారత పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 10 . స్థానిక సైఎం.పి.ఎ.అధ్వర్యంలో నవ్యనాటకసమితివారు నిర్వహించే వార్షిక అఖిలభారత సంగీత, నాట్య పోటీలు వచ్చే జనవరి మూడవవారంలో హైదరాబాద్‌లో జరుగుతాయని సమితి కార్యదర్శి శ్రీ వేమరాజ నరసింహారావు తెలియజేస్తున్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కరించుకుంటేనే ఆర్థిక సహాయం

భారత్, పాకిస్తాన్‌లకు రష్యా హెచ్చరిక: రష్యాకూడా ఢిల్లీపై ఒత్తిడి తేగల సూచన

న్యూయార్క్, అక్టోబరు 10 :

భారత్, పాకిస్తానులు కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకునే వరకు, ఈ రెండు దేశాలకు పెద్ద యెత్తున సహాయాన్ని కొనసాగించడానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధంగాలేవు. పశ్చిమ దేశాలలోనేగాక ఐక్యరాజ్యసమితిలోకూడా ఈ అభిప్రాయమే వ్యక్తమవుతోంది.

సోవియెట్ ప్రధాని కొసిగిన్ ఢిల్లీ సందర్శించినప్పుడు కాశ్మీర్ సమస్యను సత్వరంగా పరిష్కరించుకోవలసిందిగా భారత నాయకులను ఒత్తిడి చేయగలరని తెలుస్తోంది.

కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని, భారత ఉపఖండంలో శాంతి ఒడంబడిక లేకుండా భారతదేశంగాని, పాకిస్తాన్‌గాని పశ్చిమ దేశాలు అందజేసే విస్తృతమైన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగ పరచజాలవని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ పేర్కొనింది.

సమితి సర్వ ప్రతినిధిసభ ప్రారంభమైన వ్యవహారంలో రస్క్ చేసిన ప్రసంగాలను పరిశీలించగా పై అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రస్క్ ప్రసంగాలలో భారత్, పాకిస్తాన్ లను గురించి ప్రస్తావించిన అంశాలను అన్ని పత్రికలు దాదాపు వదలివేశాయి.

భారత ఉపఖండంలో ప్రజాస్వామ్య ప్రతిష్ఠంభన

భారత, పాకిస్తాన్ సంబంధాలపై రస్క్ ఇలా పేర్కొన్నారు:

"ఆసియాలోని భారత ఉపఖండంలో ప్రజా స్వామ్య వ్యవస్థల విజయాలు కుంటుపడినాయి. అక్కడ ప్రతిష్ఠంభన ఏర్పడింది

"భారత్, పాకిస్తాన్‌లుతమ మధ్యగల వివాదాలను పరిష్కరించు కునేందుకుతగు చర్యలు గైకొనగలవని మేము ఆశిస్తున్నాము. ఈ రెండు దేశాలు తమ విభేదాలను పరిష్కరించుకుంటేఅంతర్జాతీయాభివృద్ధివల్లతమ కృషిని కేంద్రీకరించవచ్చును సేవ్రా ప్రదేశం నుండి తాము పొందుతున్న సహాయాన్ని సద్వినియోగ పరచుకునే అవకాశమేర్పడుతుంది"

జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ వ్యవస్థాపన సందర్భంగా ఇక్కడి వాల్డార్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో ఏర్పాటు చేయబడిన సమావేశంలో రస్క్ ఇటీవల ప్రసంగిస్తూ పై విషయాలు పేర్కొన్నారు.

రస్క్ ప్రకటనలనుబట్టి భారత, పాకిస్తానులు కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోనిదే పశ్చిమ దేశాలు విస్తృతమైన ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధంగా లేవని అర్థమవుతున్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఇండోనేసియా, మలేసియా ఒప్పందం ఆదర్శం

ఇండోనేసియా, మలేసియాలు తమ మధ్యగల వివాదాలను పరిష్కరించుకుని ఒప్పందానికి వచ్చాయి. ఇదే విధంగా భారత, పాకిస్తానులు కూడా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొని ఒప్పందానికి రావచ్చునని రెండుదేశాలపై ఒత్తిడి తెచ్చే అవకాశం కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆస్ట్రో, ఆసియన్ దేశాలలో ఆర్థికాభివృద్ధి సమాన స్థాయిలో లేదని, కొన్నిదేశాలు గణనీయంగా పురోగమించినవని, ప్రభుత్వ కంట్రోలు కంటే ప్రయివేట్ రంగానికి ఇతోధిక ప్రాధాన్యమివ్వడం ద్వారా ఇవి పురోగతి సాధించినవని రస్క్ వివరించారు.

నియంతల నాయకత్వానికి స్వస్తి

"ప్రైవేట్ రంగం సంస్థల అభివృద్ధితగు వాతావరణాన్ని కలుగజేయడం తమ విధానంగా కొన్ని దేశాలు అనుసరిస్తున్నాయి. కొన్ని వర్తమాన దేశాలలో నియంతల నాయకత్వం పట్ల వ్యతిరేక భావం వ్యక్తమవుతున్నది." రస్క్ చేసిన ఈ వ్యాఖ్య- ఇండోనేసియాలో సుకర్నోకు, ఘనాలో న్కుమాకు మాటిగా వర్తిస్తుందని పరిశీలకుల భావన.

భారత్, పాకిస్తాన్‌లను దృష్టిలో పెట్టుకునే, ప్రభుత్వ కంట్రోలు, ప్రైవేటురంగాల అభివృద్ధిని గురించి రస్క్ పొర్చినట్లు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేట్‌రంగానికి ప్రాధాన్యమిచ్చినందువలనే పాకిస్తాన్ ఆర్థిక రంగం పుంజుకున్నదని, కాగా ఈ విధానాన్ని చేపట్టని ఫలితంగా భారత ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని సమితిలోని ఆసియాదేశాల సభ్యులు కూడా అభిప్రాయపడుతున్నారు. (సా.పె.)

—o:—

హౌరా మద్రాసుల మధ్య ఎక్స్‌ప్రెస్ రైళ్లు

కలకత్తా, అక్టోబర్ 10: హావుడా, మద్రాసులమధ్య క్రిందటి నెలాఖరువరకు పాసింజరు ఎక్స్‌ప్రెస్ బండ్లుగా నడిపిన 89 అప్, 90 డౌన్ రైళ్లు, అక్టోబరు 2 వ తేదీ నుంచి పూర్తి ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా నడుస్తున్నాయని అందువల్ల ఈ బళ్లలో ప్రయాణంచేసే రెండవ తరగతి, మూడవ తరగతి ప్రయాణీకులనుంచి ఎక్స్‌ప్రెస్ టిక్కెట్ల రేట్లను వసూలుచేయడం జరుగుతున్నదనీ ఆగ్నేయ రైల్వే పౌరసంబంధోద్యోగి తెలియజేస్తున్నారు.

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్‌డాక్టర్లుగా రిజిస్ట్రేషనుకై పంది లేక ఇంగ్లీషులో మాకు వ్రాయండి
Board of Homeopathic Practitioners
Punjab, Fazilka (Punjab

ఇవి చదివేరా?

విద్యార్థినీ-మీ పిల్లల బాగుకు పనికివచ్చే కొన్ని మంచిని ఉపయోగ విద్యా వివరాలు రూ.3 50 వేళలోనూ-ధనసంపాదనకు పనికివచ్చే అనేక తంత్రాలు మరియు సరుకులు చేసేసులభ మార్గాలు రూ.3 50 మంత్ర శక్తి-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు బాలగోపాలమంత్రాలు పాదిన మార్గాలు రూ 3 50 జీవిత రహస్యాలు-మీకాదాంపత్యసుఖానికేవింటనే తెలుసుకోదగ్గ అనేక కాణి మూత్రాలు రూ 3 50 యువతీ-స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కిటుకులూ విషయాలు రూ. 3 50 వంశానుసారము-ఆయుసరం లేనపుడు గర్భం రాకుండా 60 సులభ సులభ మార్గాలు రూ.3 50 పిల్లలుబర్రలువితం దేశసేవ ప్రచురణలు,ఏలూరు ఆంధ్రకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా పంపబడును

తెండరు నోటీసు

రాగులపాడు పంచాయితీ

రాగులపాడు పంచాయితీ కార్యాలయమందు ఆప్రూవ్ రోడ్డు రక్షి పర్యంగుల పాడువు గరను (సుట్టీలోయిటుకు)రు 3000ఎస్టిమేషన్ గం పనిచేయుటకు15—10 -66 తెండరు వేయబడును. పనిచేయించువారు రు. 300 ధరావత్తు కట్టి పని చేసుటలో తీసుకుని పనిని 1 నెలలో ముగించవలెను. ప్రెసిడెంట్

నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్

టెలిఫోన్ నం 4002
టెలిగ్రామ్సు (Rajbij)

ఈ దిగువ తెలియచరచిన విత్తనములు తయారుచేయుటకు ఉత్పాదనతులు, పురోగాములు అయిన రైతులు కావలెను సాధ్యమైనంతవరకు ఒకే స్థలములో ఎక్కువ విత్తనములు పండించగల వారిని తీసుకొనుటకు కార్పొరేషను తమ అనుమతి నిచ్చును.

కావలసిన విస్తీర్ణము :

1. హైబ్రిడ్ మొక్కజొన్న 1000 ఎకరములు
2. హైబ్రిడ్ జొన్న 3000 ఎకరములు
3. హైబ్రిడ్ సజ్జ (గంటి) 1000 ఎకరములు

వియుమానాలి :

మనతలము, సారవంతము అయిన భూమి అయి వుండవలెను. నీటివసరు,నీటిపారుదల బాగుగా యుండవలెను. రైతు విత్తనము పండించుటకు కావలసిన పెట్టుబడి పెట్టుటకు శక్తికలిగియుండవలయును నేషనల్ సీడ్సు కార్పొరేషను నియమావళి ప్రకారం పండించవలయును. పండించిన విత్తనములన్నియు నేషనల్ సీడ్సు కార్పొరేషనువారికే యిచ్చుటకు సిద్ధముగామండవలయును. ధర భాస్తు తదితర వివరములకై నేషనల్ సీడ్సు కార్పొరేషను వారి యీ క్రింది చిరునామాకు, తమ స్వంత చిరునామా వ్రాసి, తపాలాబిళ్ళ అంటించిన కవరులో వ్రాయవలయును

చిరునామా:

అసిస్టెంట్టు సీడ్ ప్రొడక్షన్ ఆఫీసర (హైబ్రిడ్‌సీడ్సు)
నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్,
కొలందరెడ్డి రోడ్డు, విజయవాడ—3

సర్వే ఆఫ్ ఇండియా

డైరెక్టర్ దక్కన్‌సర్కిల్, సర్వే ఆఫ్ ఇండియా పోస్టు బాక్సు నెం 307, 3—6 - 222 హిమాయత్‌నగర్ హైదరాబాద్—29 (ఆం. ప్ర)వారిచే రెండు తాత్కాలిక ఎం టి డ్రైవర్ల ఉద్యోగములకు షెడ్యూల్డు తెగలకు చెందినఅభ్యర్థులనుండి దరఖాస్తులు వారిఫీసుకు 20 10 66 తేదీలోగా చేరునట్లు కోరబడుచున్నది జీతం రు 110—3—131—4—139 మరియు నామూలాలనెమ్ములు. ముఖ్య అర్హతలు : ప్రతికూలమైన ఎంట్రీలులేని హెవి మరియు లైట్ వేహికల్స్ నడుపుటకు డ్రైవింగ్ లైసెన్సు కలిగి యుండవలెను. వివిధ మెరక ఎల్లముగల భూమిమీద బండ్లను నడుపుటలో అనుభవముండువలెను (డ్రైవింగ్‌రూల్సు,రవాణా పరిజ్ఞాన, నిబంధనలు ,వారి బండ్లను నిర్వహించుటకుతెలిసియుండవలెను& పెట్రోలుతోనడుపు బండ్ల మెకానిజంలో సామాన్యపరిజ్ఞానంకలిగి చిన్న విభాగములరిపేర్లు,సవరింపులు చేయగలిగి యుండవలెను కోరతగిన అర్హతలు 8వ తరగతి ప్యాసై యుండవలెను మరియువర్క్‌షాప్/గ్యారేజి యందు రిపేర్సు చేయుటలో ఒక సంవత్సరం అనుభవంగలి యుండవలెను వయస్సు 1—1- 66 తేదినాటికి 18 సం ల మరియు 33 సం ల మధ్య ఉండవలెను కేంద్ర/స్టేట్ గవర్నమెంట్‌ఉద్యోగములనుండి రిటైరుంచియ దినవారికి, తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులకు రూల్సు అనుసరించి గరిష్ట వయోపరిమితితోసడలింపుచూపబడును

పరీక్ష, ఇంటర్వ్యూ జరుపు తేదీలు, చోట్లు అభ్యర్థులకు వ్యక్తిగతంగా తెలుపబడును ఉద్యోగములో నియమించిన వెంటనే హైదరాబాద్‌లో పనిచేయవలసి ఉండును కాని ఇండియన్‌యూనియన్‌లోమెంబిలైజ్డ్ సర్వేయూనిట్టుతో అట్టిన్ మిలటరీ సర్వీసులోకూడా ఎప్పుడైనా పనిచేయవలసి ఉండును ఇంటర్వ్యూ మరియు పరీక్షకు పిలువబడిన అభ్యర్థులకు సింగిల్ III తరగతి (ప్యాసింజరు) రైల్వే వార్జి, బస్‌వార్జి లేక రోడ్ మైలేజి రూల్సు అనుసరించి వారు సామాన్యంగా నివసించు చోటునుండి ఇవ్వబడును అయితే ప్రయాణదూరం 75 కి మీ అధికంగా ఉండవలెను ఇందు కైన క్యాష్ రశీదులు/బస్ టిక్కెట్లు హాజరు కలచవలెను. మొదట ఉద్యోగంలో చేరునప్పుడు టి.ఎ. ఇవ్వబడదు

అభ్యర్థులు తమవయస్సు, అర్హతలు తెలుపుచూపదరఖాస్తు చేయవలెను అసలు షెడ్యూల్సు తెగల సర్టిఫికేటు, లేక ఆమ్మ చేరుబడిన కాపీ దరఖాస్తులకు జతపరచవలెను. తగిన యోగ్యతలుగల అభ్యర్థులు ఈ ప్రకటనను ఎంప్లాయిమెంటు ఆఫీసు నెరుకకు తెస్తూ, తమ పేర్లనువారికిమీమము ఉండు ఎంప్లాయిమెంటు ఆఫీసులో రిజిస్టరు చేసికొనవలెను

DA-29 (46) / 66

నెల్లూరు జిల్లాలో గ్రంథాలయాలు

నెల్లూరు అక్టోబరు 9 నెల్లూరుజిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీలు శ్రీ ఎం. సుబ్బారెడ్డి సచివ్ట పూర్తి సంతృప్తిగా అయిన ఛాయాచిత్రాన్ని విద్యాశాఖామంత్రి శ్రీ బలరామిరెడ్డి ఆవిష్కరించారు

సభకు జిల్లా నాయకులు శ్రీ వి కోదండ రామిరెడ్డి అధ్యక్షత వహించారు

లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు శ్రీ వాగారెడ్డి పాల్గొని(ద్రారెడ్డి స్వాగతం చెబుతూ నెల్లూరు జిల్లాలో 20 గ్రంథాలయాలు కలవని, 16 ఏడాది 6 లక్షల మంది ఈ గ్రంథాలయాలలో చదివారని, ఈ లోకల్‌లైబ్రరీ అథారిటీకి స్వంతభవనం లేదని, ఇందుకు సహాయం చేయాలని కోరారు

శ్రీ రేబాలలక్ష్మీనరసారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎల్ వి కృష్ణారెడ్డి ఎ వి సుబ్బారెడ్డి గుణగణాలను వివరించారు

విద్యాసంత్రి శ్రీ బలరామిరెడ్డి మాట్లాడుతూ, పట్టణాలలోకంటే గ్రామాలలో ఈ గ్రంథాలయాలలో ఎక్కువగా ఈ గ్రంథాలయాలు అవసరమని అన్నారు విద్యావిధానంలో మార్పు విషయమైన ఆలోచన జరుగుతున్నదని చెప్పారు

శ్రీ పారిభ(ద్రారెడ్డి వందనసమర్పణ చేశారు కార్యదర్శి శ్రీ రమురామిరెడ్డి సచివేక చదివారు (స్వ వి)

పరీక్షలు

Account Test (Andhra Pradesh) Questions / Answers & Summaries are avilable for Subordinate Officers Parts I,II ExecutiveOfficers,P.W D&Zilla Parishad Tests. Apply:Account Test Institute Madras-8

వైద్యము

రిజిస్టర్డు చిత్తకూటకొండమూలిక

ది29-10 66పూర్ణిమవాడు పాలపాయపం (క్టీరం)లో తీసికుంటేఉబ్బసం,లొమ్ముపడేశం, దగ్గు,పూపిరాడకపోవటం మొదలైన వని నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager, Sri Mahatma Nagababa Ayurvedashram P o Caitrakot,U P

తెండరు నోటీసు

గుంటూరుజిల్లా ఆఫీషియల్‌రిసీవర్‌గారికోర్టులో I P,NO 8/63 పబ్‌కోర్టు, బాపట్ల ఇన్‌సాల్వెంటు పెంటేల కోటయ్య

గుంటూరు సంగతగిరి రోడ్డులో ఉన్న పెంటేల కోటయ్య పాగాకు కంపెనీ గోడవునులు, వాటికి సంబంధించిన కట్టడములలో వ్రస్తుతపు వినియోగదారులు వెచ్చుమన్నమట మత్తులు. చేయుటకుది24—10—66 తేదీ సాయంత్రం 5—00 గం లోపల ఈ దిగువ సంతకము చేసినవారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి

గుంటూరు, 7.10 66 | పి మల్లిఖార్జునరావు, అఫిషియల్ రిసీవరు.

సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టర్ వారి కార్యాలయము రాజమండ్రి డివిజన్, పి బి నెం 16, రాజమండ్రి

నోటీసు

కస్టమ్స్ అండ్‌సెంట్రల్ ఎక్సైజ్‌డిపార్టుమెంట్‌వారిచే కాకినాడ సమీపము చొల్లంగి వద్ద పైడల్‌కెనాల్‌పందు ఈక్రిందతెలిపిన సరుకులను, 1962 కస్టమ్స్‌లక్ట్ సెక్షన్ 111తో చదువబడు ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ (కంట్రోల్ లక్టు 47, సెక్షన్ 3 (2) మరియు కస్టమ్స్ లక్టు 62 లోని సెక్షను 25తో చదువబడు కస్టమ్స్ నోటిఫికేషన్ నెం 68 (ఎస్) (5)/27/26/ cus. I తేది 30—4—66 ప్రకారమువివారాల్పదమైనవిగా తి 25.8 66సా 6గం కు పట్టుకొనబడినవి

సరుకుల వివరము, పరిమాణము 1 పిడిద పైజాములగల 66 పంచులతో "విదేశీ గంధకం" 3551 కేజీలు నెట్ 2 తెడ్డుతో నడుపబడు చిన్న పడవ ఒకటి (Canoe) ఒక తెడ్డు, ఒక పాత అల్యూమినియం పెనల్.

పట్టుబడినప్పుడు ఉన్న విధము : 66 పంచుల గంధకము కెనాల్ బోట్‌లో లోడ్‌చేయబడి పైడల్ కెనాల్‌లో రవాణాచేయబడుచుండినది గంధకపు పంచులపై ఎట్టినుర్లులు లేవు గంధకములో నింపబడిన, టార్పాలిన్‌లో కప్పుండిన చిన్న పడవ సముద్రమునుండి చొల్లంగి తి 25—8—66 తేది మధ్యాహ్నంపైన పరిసరాలు తెలియవచ్చింది

సరుకులకు సంబంధించిన వారెవరియినను తమ క్లెయిములతోపాటు వ్యక్తిగతముగా ఈ క్రింది సంతకపుదారుని ఈ నోటీసు ప్రకటించిన తేదీనుండి 20 రోజులోగావచ్చి కలుసుకొనవలెను తమ క్లెయిములకు తగిన రికార్డు సాక్ష్యములుకూడా తేవలెను మరియు కస్టమ్స్ లక్టు 62 యొక్క 111వ సెక్షనుకు విరుద్ధముగనున్న పనులపుకు ప్రభుత్వంతో కస్టమ్స్ లక్టు 62 యొక్క 111వ సెక్షనుమరియు 115 (2) సెక్షన్‌ల క్రింద ఏల భుక్తపరచుకొనెదరు మరియు కస్టమ్స్ లక్టు 62యొక్క 112సెక్షనుక్రిందనేరములకు తగినజరిమానా విలవిధించవలసి అను విషయములపై షోకాజు నూపవలసినదిగా కోరబడుచున్నారు. మరియు షోకాజునూపునుడుతాముపిలబడువారమునకు తగిన సాక్ష్యములను దాఖలు చేయుకోరబడుతు న్నారు ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులోగా పై శాఖ తీసుకొనదగిన చర్యలకు వ్యతిరేకంగా ఎట్టి షోకాజు నూపనియెడల కేసుఎక్స్ పార్టీగా తీర్మానము చెయబడును.

DA 29(120)/66

కాంగ్రెస్ టిక్కెట్లకై వచ్చిన దరఖాస్తులు

హైదరాబాదు, అక్టోబరు 10 : రాష్ట్రశాసన సభకు ఆయా నియోజక వర్గాలనుంచి కాంగ్రెసుఅభ్యర్థిత్వం కోరుతూ దరఖాస్తులు దాఖలు చేసిన వారి పేర్ల వివరాలు ఇవి

రాజధానిలో

జంటనగరాల్లో శాసనసభకు సీతారాంబాగ్ నియోజకవర్గం నుంచి పోటీకి మేయరుతో కలిసి ఇద్దరు కార్పొరేషన్ సభ్యులు (శ్రీయుతులు మీర్ అక్బర్ అలీఖాన్ (మేయరు), టి గోవిందసింగ్ (ఐ ఎన్ టి యు. సి), ఎ. రాజలింగయ్య (నగరపాలక స్థాయీసంఘం అధ్యక్షులు) దరఖాస్తులు చేశారు అసిఫ్‌నగర్ నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేసేందుకు (శ్రీయుతులు వి. ఎం. పోసిం (ప్రస్తుత శాసనసభ్యుడు), (శ్రీమతి రోడా మిస్త్రీ (ప్రస్తుత శాసనసభ్యురాలు), సలీం అహ్మద్ (కార్పొరేటర్) దరఖాస్తులు చేశారు.

సికింద్రాబాద్‌లో కంటోన్‌మెంట్ నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీచేయడానికి శ్రీయుతులు ఎం ఆర్ శ్యామారావు (మాజీ మేయరు), జె. హెచ్. కృష్ణమూర్తి, దేవరాజ దరఖాస్తులు పెట్టారు ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి కూడా దరఖాస్తు చేశారు.. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి శాసన సభకు పోటీచేసేందుకు శ్రీయుతులు కె. ఎస్. నారాయణ (ప్రస్తుత శాసనసభ్యులు), కె. కొండారెడ్డి, అన్నం విశ్వనాథరావు, మదాం వెంకటేశం, టి జగన్నాథం దరఖాస్తులు పెట్టారు

మలాకాజ్ వ్యవధి వున్నందున వందలాది కాంగ్రెసువాదులు ఇవ్వాళ ఉదయం 7 గం ల నుంచి కాంగ్రెసు కార్యాలయానికి వచ్చి తమ దరఖాస్తులు దాఖలు చేయడం ప్రారంభించారు

కృష్ణాజిల్లా

శ్రీయుతులు ఎం. వెంకటేశ్వర్లు—వందిగాపు, ఎ. సూర్యనారాయణరావు— వందిగాపు బస్తా అప్పస్వామి— విజయవాడ (పశ్చిమం) దయ్యేల జక్రయ్య— తిరువూరు (ప్రత్తిపాటి అదినారాయణ — తిరువూరు, నిడుమోలు, అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు — గుడివాడ కటారి సత్యనారాయణ గుడివాడ లంకా కనకయ్య—నూజివీడు, బొప్పన పాపమంతరావు— నూజివీడు, ఎన్ అర్. సై శి. రామ (ప్రసాద్— అవనిగడ్డ, మండలి వెంకట కృష్ణారావు— అవనిగడ్డ, మల్లిపూడి రాజేశ్వరరావు— నిడుమోలు—తిరువూరు, కడ్డే రంగారావు — బందరు, నాయుడు వాగేశ్వరరావు— బందరు, కొజ రామనాథం— కైకలూరు, పెదర్ల వెంకట సుబ్బయ్య— మైలవరం, రేబాల బుచ్చి రామయ్య(పీఠ్ట—జగ్గయ్యపేట — ముసునూరి కమ్మారీదేవి— గుడివాడ, దల్వాయి సుబ్బరామయ్య—విజయవాడ (పశ్చిమం)

గుంటూరు జిల్లా

శ్రీయుతులు కొత్తా వెంకటేశ్వర్లు—గురజాల, మండపాటి గుర్నారెడ్డి—గురజాల, చింతలపూడి కోటయ్య—గురజాల, అంగాని భగవంతరావు—పేటేల్ల, గణపా రామస్వామిరెడ్డి —పెదకూరపాడు, కొలవకొండ రాజవెంకట రత్నం—మంగళగిరి, తాళ్ళూరి జయ్యరుదాసు —పంతమాతుపాడు, (శీమతి కొండముడి సువందమ్మ— పంతమాతుపాడు, వై ఆర్. కె రెడ్డి— బాపట్ల, సూతి వెంకటేశ్వర్లు— చిలకలూరిపేట, శ్రీమతి సింగం సీతాదేవి— దుగ్గిరాల— విజయవాడ, శ్రీమతి మేడే—గుంటూరు, 1, శ్రీ అత్తలూరి రంగారావు— రేపల్లె, వల్లూరి చిత్తరంజన—నేమూరు వై. తిరుపతయ్య — గుంటూరు—2, చేబ్రోలు హనుమయ్య—తాడికొండ.

కరీంనగర్ జిల్లా

శ్రీయుతులు ఎం నరసింహారావు—కమలాపూర్, జె. రామయ్య—మైదారం

హైదరాబాద్ జిల్లా

శ్రీయుతులు తిరుమలయ్య—వికారాబాద్, శ్రీ బి దేవరాజు—సికింద్రరాబాద్ కంటోన్ట్, రావులపాటి శంకరరావు— కైరతాబాద్, సయూద్ అస్ఫార్‌హుస్సేన్— చార్మినార్, అనం విశ్వనాథరావు— సికింద్రరాబాద్, వి. దేవేందర్— ముషీరాబాద్, కె రతాన్, మీర్ అక్బర్ అలిఖాన్ (మేయర్)— రాంబాగ్, ఎం ఎ రషీద్— యాకుత్పురా, కబవాల్లి యాదగిరిరెడ్డి— ఇబ్రహీంపట్నం, సత్తి శ్రీరామరెడ్డి— ముషీరాబాద్, ఎస్ సుధుమాదన్— మలక్‌పేట, పర్సి—తాండూరు, ఎం రత్నం—మెదక్, వికారాబాద్, టి గోవిందసింగ్—సీతారాంబాగ్, సలోజిని పుల్లారెడ్డి— మలక్‌పేట బి వి గురుమూర్తి—కైరతాబాద్.

మెదక్ జిల్లా

శ్రీయుతులు రాజా నరసింహా—ఆందోల్, డి. వి. దేవేందర్ మెదక్,

నిజామాబాద్ జిల్లా

శ్రీయుతులు డి నారాయణరెడ్డి—కామారెడ్డి, ఎస్ నిజాంరెడ్డి— జుక్కల్, పి. నింబరెడ్డి—ఆర్మూరు, బాగారెడ్డి.

ఆదిలాబాద్ జిల్లా

శ్రీయుతులు పి. పద్మసారెడ్డి— నిర్మల్, జె వి నరసింగరావు— లక్సెట్టిపేట, పి లక్ష్మి గౌడ్ నాయక్— బోథ్, విఠల్‌రావు — ఆదిలాబాద్, ఎస్ డి. రావు— బోథ్, ఉట్నూరు, ఎ. వెంకటరమణ— నిర్మల్ ఆదిలాబాద్, ఎం కాశీరాం— బోథ్, అసిపాబాద్, నల్గొండ జిల్లా నుంచి నిన్నటి వరకు ఏమీ దరఖాస్తులు అందలేదు

తూర్పు గోదావరి జిల్లా

శ్రీయుతులు నడింపల్లి రామభద్రరాజు, వెల్యోరు, చికిలి గంగిపెట్టి —అల్లవరం, ఒత్తిన సుబ్బారావు— కడెం, నందివాడ సత్యన్నారాయణ—రామచంద్రపురం, నంది అప్పారావు—రాజమండ్రి, దండెసూరమ్మ—తాళ్ళరేవు, యార్లగడ్డ రాజరత్నం—తాళ్ళరేవు,కృష్ణరాజ బహదూర్—తుని, పడాల సత్యనారాయణరెడ్డి—అనపర్తి, యం వి యస్ సుబ్బరాజు—కొత్తపేట, పట్టాకూటి పట్టాభి రామన్న—రామచంద్రపురం, రామకృష్ణ చౌదరి—అనపర్తి, రామచంద్రపురం, పామర్రు, మల్లిడి రామిరెడ్డి — రామచంద్రాపురం, అనపర్తి, ఉండ్రు కృష్ణారావు—నగరం, ఉండ్రు సుబ్బారావు—నగరం, సి హెచ్ పల్లిశాస్త్రి యల్లవరం, చెరుకువాడ వెంకట రత్నం—పైడ్డాపురం సరిపర, పూజారి నాయక్ — ఎల్లవరం, సి సత్యనారాయణ— ఎల్లవరం పంతంరామయ్య— జగ్గంపేట, విద్యాసాగర పాపాజీరావు—పుమారగంపుడి, కె సూర్యనారాయణ—అమలాపురం, మడివూడి ప్రభాకరం అమలాపురం

పశ్చిమ గోదావరి జిల్లా

శ్రీయుతులు కలిదిండి విజయ వరసింహరాజు—భీమవరం, సి. హెచ్. సూర్యారావు పాలకొల్లు, దాసరి పెరుమాళ్లు—అచంట, గోపరాజు రంగరాజు— ఉండి, రసపుత్ర నాగభూషణం—పాలవరం, ఉద్దరాజు నూరపరాజు— పాలకొల్లు, పరకాల శేషావతారం— నర్సాపురం, గొట్టి ముక్కల వెంకన్న అచంట అబ్బూరి కృష్ణారావు —తాడేపల్లిగూడెం మారి వెంకటనారాయణ— ఏలూరు, గొట్టా ముక్కల రామచంద్రరాజు—ఉండి, రావుల గడ్డు ఏసుపాదం— అచంట, కె సుబ్బరాజు అతిలి, మల్లిపూడి రాజేశ్వరరావు— చింతలపూడి, గోపాలపురం, మాగంటి సీతారామదాసు దెందులూరు, చింతలపూడి.

మహబూబ్ నగర్

శ్రీయుతులు జొన్నలగడ్డ జానకిరామయ్య— అచ్చంపేట, కె నాగన్న — అచ్చంపేట, పి ఎస్ మూర్తి—గద్వాల, టి లక్ష్మీ నరసింహారెడ్డి—జడ్చర్ల, డి నరసింహారెడ్డి—కొల్లాపురం, కె రంగదాసు—కొల్లాపురం, ఎస్. జయపాల్‌రెడ్డి—కల్వకుర్తి, ఏగూరు చిన్నప్ప — జడ్చర్ల, మహబూబ్‌నగర్, కుముదినీదేవి—వనపర్తి, డి వి దేవేంద్ర— మహబూబ్‌నగర్, పి. రాజమల్లయ్య కొడంగల్, జడ్చర్ల, కె. ఎస్ రెడ్డి—కొడంగల్, ఎం భిక్షపతి— షాద్‌నగర్.

నరంగల్ జిల్లా

శ్రీయుతులు టి హయగ్రీవాచారి — నరంగల్‌పట్నం, ఆరెళ్ల బుచ్చయ్య— నరదనపేట—(పుతు నరిసింహయ్య—హనన్‌పర్తి, నేరుగు మూల ఎతిరాజారావు వెమ్నూరు, మల్లి కార్జున—మహబూబాబాద్ రోళ్లకల్.

ఖమ్మం జిల్లా

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ—మధిర.

లోక్ సభకు సంజీవయ్య పోటీ

లోక్‌సభ సీట్లకు కాంగ్రెసు దరఖాస్తుదారుల వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 9 : కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కర్నూలు నియోజక వర్గం నుంచి లోక్ సభకు పోటీ చేయడానికి తమ దరఖాస్తును నేడు ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి పంపించారు.

లోక్ సభ నియోజక వర్గాలకు పోటీ చేయడానికి దరఖాస్తు చేసిన అభ్యర్థుల వివరాలు ఇవి :—

(1) భద్రాచలం—శ్రీ గారెటి వెంకటేశ్వర్లు (2) ఏలూరు—శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (3) వరంగల్లు—శ్రీ జమ్ షెడ్ ఇటాలియా (సికింద్రరాబాదు) (4) సికింద్రరాబాదు— హైదరాబాదు— డాక్టర్ సయ్యద్ హుస్సేన్ జహీర్ (5) అమలాపురం—శ్రీ బి ఎస్ మూర్తి (కేంద్రమంత్రి) (6) విశాఖపట్టణం—శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (7) అనకాపల్లి—శ్రీ కందర్పరామేశం (8) నరంగల్లు—శ్రీ టి ఎస్ మూర్తి (9) సంద్యాల— (శీమతి యశోదారెడ్డి (10) పెద్దపల్లి— శ్రీ ఎం ఆర్ కృష్ణ (11) గుడివాడ—శ్రీ వి వెంకటేశ్వరరావు (12) సిద్దిపేట—శ్రీ ఎం. బి గౌడ్ (13) సంద్యాల—శ్రీ ఎం వి. సుబ్బారెడ్డి (14) మహబూబ్‌నగర్— శ్రీ జె రామేశ్వరరావు (15) తిరుపతి—శ్రీ సి దాస్ (16)కర్నూలు—శ్రీ నానాదాస్(17)చిత్తూర్ —శ్రీ రామారెడ్డి, డాక్టర్ సి వి. ఎల్. నాయుడు (18) సికింద్రరాబాద్ — శ్రీ భక్రామీర్జా (19) విజయవాడ—డాక్టర్ కె ఎల్ రావు (కేంద్ర మంత్రి) (20) నిజామాబాద్—శ్రీ ఎం నారాయణరెడ్డి (21) వర్సారావుపేట—శ్రీ మద్ది మల్లయ్య (22) విశాఖపట్టణం—శ్రీ కంచికచర్ల శ్రీరామమూర్తి (23) సంద్యాల—శ్రీ హైదరి శామ్యూల్. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య (ప్రస్తుత సభ్యులు) (24)మెదక్—శ్రీ జూర్కుల రామకృష్ణారావు (మాజీ—మంత్రి) (25) కరీంనగర్—శ్రీ జి. రమాపతిరావు.

ముఖ్యమంత్రి దరఖాస్తు దాఖలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరి 9 . ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు గుంటూరుజిల్లా పర్చూరుపేట నియోజకవర్గం నుంచి శాసన సభకు పోటీ చేయడానికి తమ దరఖాస్తును నేటి మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి పంపించారు

మంత్రులు శ్రీ పి వి జి రాజు విజయనగరం నుంచి, శ్రీ బి వి గురుమూర్తి ఖైరతాబాద్ నుంచి, శ్రీ వై శివరామప్రసాద్ ఆనగడ్డ నియోజక వర్గంనుంచి శాసనసభకు పోటీ చేయడానికి నేడు తమ దరఖాస్తులు దాఖలు చేశారు

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి, శ్రీమతి కమలరత్నమ్మ గార్లు పరకాల నియోజకవర్గంనుంచి శాసన సభకు పోటీ చేయదలస్తున్నారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి బి రాజు హైదరాబాదులోని గోషా మహాల్ నియోజక వర్గం నుంచి శాసన సభకు పోటీకి దరఖాస్తు పంపారు.

"ఆంధ్ర బంద్" సన్నాహాలు

విజయవాడలో

విజయవాడ, అక్టోబర్ 9 : ఈ రోజు ఉదయం ఇక్కడ రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ బంద్ విజయవాడ సన్నాహక సదస్సులో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు 'క్విట్ కాంగ్రెస్' మంత్రాన్ని ప్రచారం చేశారు.

బంద్ ఉద్యమం వెనకాల రాజకీయాలు లేవని ఎవరు అనుకోవక్కరలేదని స్పష్టం చేశారు బస్సు యజమానులను, పెద్ద వర్తకులను సమీకరించి కాంగ్రెసువారు రాబోయే ఎన్నికలకు నిధి సమకూరుస్తూ, కాంగ్రెసు పెద్ద శ్రీ కాకాని వెంకటరత్నం 'బంద్'ను 'బంద్' చేయాలని వివాదంచేస్తుంటే పీడిత ప్రజల తరపున ప్రజాప్రతినిధులైన ప్రతి పక్షాలవారంతా ఎలా వూరుకోగలరు ? అని ప్రశ్నించారు

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య ప్రసంగిస్తూ 'బంద్' అనేది కేవలము ఒకరోజు అనే భావంకాక కాంగ్రెసుకు వ్యతిరేకంగా కాంగ్రెసేతర శక్తులన్నీ సమీకరించగల శాశ్వత మహోన్నతమంగా రూపొందాలి ప్రబోధించారు

శ్రీయుతులు శ్రీ జి వి ఎస్ శాస్త్రి, వెల్లంకి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, తుమ్మల చౌదరి, బూరాడ సీతారామయ్య, ఎం భాస్కరరావు బంద్‌ను జయప్రదంచేయడానికి ప్రజాశక్తులన్నిటిని సమీకరించాలని అందుకు ప్రజల సహకారము అవసరమని అర్థించారు

ఈ సదస్సుకు శ్రీయుతులు వెంకటేశ్వరరావు, తుమ్మల చౌదరి, బూరాడ సీతారామయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

భక్తవత్సలం 70వ జన్మదినోత్సవం

మద్రాసు, అక్టోబరు 9 . మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం 70 వ జన్మదినోత్సవం సందర్భంగా నేడు ఏర్పాటు చేయబడిన ఒక ఉత్సవంలో పవిత్ర నదీజలాలను ఆయన పైన ఆయన కుటుంబ సభ్యులపైన చల్లారు

ఆయుష్ హోమంతో యీ ఉత్సవం ప్రారంభమైంది. జాతీయ బాలికల పాఠశాలకుచెందిన 70 మంది విద్యార్థినులు శ్రీ వెంకటేశ్వర సుప్రభాతాన్ని గానం చేశారు రాష్ట్రంలో వివిధ దేవాలయాల నుండి తీసుకువచ్చిన ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి యిచ్చారు.

మద్రాసు తాత్కాలిక గవర్నర్ శ్రీ ఉజ్జాల్ సింగ్ ముఖ్యమంత్రిని కలుసుకొని శుభాకాంక్షలు అందజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ భక్తవత్సలానికి ఒక సందేశం పంపుతూ, ఆయన యింకా అనేక సంవత్సరాలు దేశసేవ చేయగలరని పేర్కొన్నారు

కరీంనగర్ జిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరం

జిల్లా కలెక్టరు వెలడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 8 . కరీంనగర్ జిల్లాలో ఆహారపరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని బిల్లాకలెక్టరు శ్రీ సి. బి. రావు ఈ 6 వ తేదీన జిల్లా ఆహార సలహా సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తెల్పారు.

వరిపొగుక్రింద విస్తారమైన భూమి ఉన్న హుస్నాబాద్ (గ్రామంవద్ద (క్రమబద్ధమైన మార్కెట్ ఏర్పాటు చేయాలంటూ ఆహార సలహా సంఘం చేసిన సిఫార్సుపై తుది నిర్ణయం జరుగనందుకు సలహా సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయమై మార్కెటింగ్ డైరెక్టరుతోనూ, ప్రభుత్వంతోనూ మంతనాలు జరపవలసిందని సలహా సంఘం మరోకసారి తీర్మానించింది.

వంటనూనెల ధరలు తగ్గించేందుకు వాటి ఎగుమతిపై నిషేధం విధించవలసిందని సలహా సంఘం ప్రభుత్వానికి సూచించింది.

ఈ సంవత్సరం డిసెంబరు మాసాంతం వరకూ ఈ జిల్లా నెలవారి గోదుమకోటా 500 టన్నులమేరకు పెంచవలసిందిగా పౌరసరఫరాల కమీషనర్‌ను అర్థిస్తూ, సలహా సంఘం ఒక తీర్మానం చేసింది.

గ్రేటర్ హైదరాబాదు కోఆపరేటివ్ స్టోర్సు

సహకార సంఘాల రిజిస్ట్రార్ తాఖీదుపై రిట్ దరఖాస్తు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 8 : రకరకాల అక్రమాలు జరిగి ఉండటంవల్లనూ, డైరెక్టర్ల మండలిని ఎందుకు రద్దుచేయరాదో తెల్పవలసిందిగా అడుగుతూ గ్రేటర్ హైదరాబాదు సెంట్రల్ కన్‌స్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్సుకు సహకార సంఘాల రిజిస్ట్రార్ జారీ చేసిన సంజాయ

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అభ్యర్థులు

కొత్తవారికి అత్యధిక స్థానాలు: కేంద్ర ఎన్నికల సంఘంచే జాబితా ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: పశ్చిమ బెంగాల్ నుంచి లోకసభకు, శాసనసభకు పోటీ చేయటానికి పి. జి పి. ఏపిరుపేయగా కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన జాబితాలో కొత్తవారిని అభ్యర్థులుగా పేర్కొన్నట్లు ప్రభుత్వం స్పష్టంగా కనిపిస్తున్నది

మాల్దా స్థానంనుంచి లోకసభకు పోటీ చేయడానికి ఒక మహిళా అభ్యర్థిని నిలిపాలని కేంద్ర ఎన్నికల సంఘం పి జి పి. ని కోరింది శ్రీమతి రేణుకారే ప్రస్తుతం ఈ స్థానంనుంచి సభ్యులుగా వున్నారు.

పశ్చిమబెంగాల్ శాసనసభలో మొత్తం 280 స్థానాలున్నాయి. ఇందులో 113 ప్రస్తుతం ఉన్న శాసన సభ్యులకు, అరు ఎం. ఎల్. సి. లకు, 161 కొత్త అభ్యర్థులకు యివ్వటం జరిగింది.

లోకసభకు ఉన్న 41 స్థానాల్లోనూ 15 మాత్రమే పాత అభ్యర్థులకివ్వటం జరిగింది. ముగ్గురు ఎం. ఎల్. ఎ. లకు, ముగ్గురు శాసన పరిషత్ సభ్యులకు లోకసభ టిక్కెట్లు ఇవ్వబడినాయి మిగతా వారు కొత్తవారు.

లోకసభకు ఒక మహిళకు కూడా టికెట్ యివ్వటం లేదన్న విషయం శ్రీమతి రేణుకారే కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చినందున్న మాల్దా స్థానానికి మహిళను నిలిపివ్వవలసిన కోరటం జరిగింది, శ్రీమతి రే టికెట్‌కై దరఖాస్తు చేయలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్ధార్థ శంకర్ చెప్పారు,

ముస్లింలకు లోకసభకు మూడు స్థానాలు, శాసనసభకు 34 స్థానాలు యివ్వటం జరిగింది

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌధురిని శ్రీ అతుల్యఘోష్, శ్రీ టి.నుపియన్, శ్రీ పి. ఎస్ వాన్చూ, శ్రీ ఎ కె. సేన్, ఎ పి బుధవారం లోకసభకు పల్లా దరఖాస్తు చేసినవారిలో కలరు.

పశ్చిమ బెంగాల్‌ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అరంబాగ్‌నుంచి శాసనసభకు పోటీ చేస్తారు.

—o—

కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ హర్షం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 : రాష్ట్రం పునర్వ్యవస్థీకరణకు ప్రాతిపదిక అయిన "భాషా విషయిక ఏకత్వం" ఆధారంగా, మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదానికి సమంజసమైన వ్యవధిలో దర్యాప్తు సంఘం ఒక న్యాయమైన పరిష్కారాన్ని కనుగొన గలదని ఆశిస్తున్నామని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు సోదరీభావంతోనివని చెబుతూ, యిప్పుడు పరస్పరాంగీకారంతో కైకొన్న ఈ పద్ధతి సుఖప్రదమైన భవిష్యత్తుకి దారితీయ గలదని ఆయన చెప్పారు.

సంఘం విధానమేనికి నేడు కాంగ్రెస్ కార్యవర్గం ఏకగ్రీవంగా కైకొన్న యీ పద్ధతియం, ఒక దశాబ్దంగా మహారాష్ట్ర, మైసూరు, కేరళ ప్రజల సమస్యలను వేధిస్తున్నవిధానం పరిష్కారం దొరకా తుది నిర్ణయాత్మకమైన పద్ధతి కానందని ఆయన అన్నారు

సరిహద్దు సమస్య విషయంలో మహారాష్ట్రంలో అందరూ ఐక్యతతో ఉంటున్నారని, సమస్య తుది పరిష్కారం పరస్పర రాజకీయ పక్షాలతో అందరూ ఈ ఐక్యతనే కొనసాగించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన స్మరించారు.

శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప విలేకరులతో మాట్లాడుతూ పరిస్థితులను బట్టి తుదిపర్యాన్ని కార్యవర్గం ఆమోదించవలసివచ్చినదన్నారు.

దర్యాప్తు సంఘాన్ని ఎప్పుడు నియమించగలో తనకు తెలియదని, ఆ విషయాన్ని కేంద్రప్రభుత్వానికి వదలివేయడం జరిగిందని ఆయన చెప్పారు. అయితే ఆ సంఘం వివాదాలకు సంబంధించిన పక్షాలతో అనేక అంశాలను గురించి చర్చించవలసివుందని, దీనికి కొంతకాలం పట్టవచ్చునని ఆయన చెప్పారు

ఒక న్యాయమూర్తిని సంఘంగా నియమించగలరని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పని చేసి రిటైర్ అయిన వ్యక్తిని సంఘం అధ్యక్షునిగా నియమించాలని అనుకొంటున్నారు.

కార్యవర్గం యిప్పుడు ఆమోదించిన తీర్మానానికి, భవిష్యత్తులో ఆమోదించిన తీర్మానానికి తేడా ఏమిటని అడగ్గా ఇప్పుడు నియమించబడే సంఘం దేశంలోని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మూల సూత్రాలను పరిశీలిస్తుందని శ్రీ నిజలింగప్ప సమాధానమిచ్చారు

కార్యవర్గం నేడు ఆమోదించిన తీర్మానంతో రాష్ట్రంలో ఆందోళన సలిపినవారు అయ్యారు. బహుశా ప్రతిపక్షాలు దీనిని ఆందోళనను ప్రారంభించడానికి ప్రయత్నించవచ్చు

విద్యార్థుల సమస్యల పరిశీలన

శాశ్వత యంత్రాంగంఏర్పాటుకు ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 : విద్యార్థుల ప్రతినిధి వర్గాలు వాలుగు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని విడివిడిగా కలుసుకున్నాయి. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక ప్రతినిధి వర్గం, గ్వాలియర్‌కు చెందిన ప్రతినిధి వర్గం, ఢిల్లీ విశ్వవిద్యాలయం వ్యాయశాలకు చెందిన ప్రతినిధివర్గం, అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధివర్గం నేడు ప్రధానిని కలుసుకున్నవి

విద్యార్థుల ఆందోళనను గురించి వీరు ప్రధాని సంతితో చర్చించి, విద్యార్థుల అభ్యుదయం పరిశీలనకు శాశ్వత యంత్రాంగం ఏర్పాటు చేయించాలని కోరారు

ఈ మాట చాల మందివని ప్రధాని అన్నారు. పంజాబ్‌కాని వస్తి మొదలుగా విద్యార్థులకి చొరవ తీసుకోవాలని ఆమె కోరారు.

కొన్ని విద్యాసంస్థలకు ఆర్థిక సహాయం

నిలుపుదల

యు. పి. ప్రభుత్వం యోచన

మెహ్రౌర్, అక్టోబర్ 9 : క్రమ శిక్షణా రాహిత్యానికి సంబంధించిన చర్యలకు పాల్పడిన విద్యార్థులు కల విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం ఆపివేసే విషయం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలాని నేడు చెప్పారు

ఇక్కడొక బహిరంగ సభలో శ్రీమతి కృపలాని మాట్లాడుతూ, అటువంటి సంస్థలకు ఉపయోగించే నిధులు, మరికొన్ని పథకాలైన పథకాలకు వినియోగించడం మంచిదన్నారు

విద్యార్థుల సమస్యల సత్వర పరిశీలన

శ్రీ దేశ్‌ముఖ్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 9. విద్యార్థులు శాసనబద్ధులై వుండడం అవసరమని, అయితే వారి కష్టనష్టాలను గురించి అధికారులు సంపూర్ణ సానుభూతితో పరిశీలించాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ చెప్పారు.

విద్యార్థుల ఇబ్బందులను సక్రమంగా శ్రద్ధగా పరిశీలించడం లేదని ఆయన అన్నారు.

ఢిల్లీ పరిసరాలలో "విద్యార్థుల ఆందోళనలు వాటికి కారణాలు, నివారణోపాయాలు" అన్న అంశంపై నిర్వాటు చేసిన గోష్ఠికి ఆయన అధ్యక్షత వహిస్తూ ఈ గోష్ఠిలో విద్యార్థుల ప్రతినిధులు వ్యక్తం చేసిన అంశాలను సైతం శాంతిపూర్ణ వాతావరణంలో ప్రస్తావించగలవన్నారు

విద్యార్థి ప్రతినిధులు ఈ గోష్ఠిలో వ్యక్తపరచిన ఇబ్బందులు పరిష్కారానికి అసాధ్యం కావని ఆయన అన్నారు.

విద్యార్థుల ఆందోళనకు కారణమైన సమస్యలను ఎప్పటికంగా పరిష్కరించాలని, విద్యకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలపై నిర్ణయాలకు కాలపరిమితి విధించాలని ఆయన అన్నారు

పోలీసుల అత్యాచారాలు

నిలుపుచేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 9. పోలీసులు పాగిస్తున్న 'అత్యాచారాలను' వెంటనే నిలుపు చేయించాలని, విద్యాసంస్థలలోకి ప్రవేశించకుండా పోలీసులను నిషేధించాలని కోరుతూ అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ బి బి తివారీ అధ్యక్షతన విద్యార్థి ప్రతినిధివర్గం నేడు ప్రధాని కలుసుకొని ఒక వినతిపత్రం సమర్పించింది

ఉన్నతాధికారులను న్యాయమూర్తులతో విచారణ సంఘాన్ని నియమించాలని, పోలీసులు 'భూతకాలు' వేసినచోటనల్లా అక్కడి పోలీసు అధికారులను, నిర్వహణాధికారులను అక్కడినుంచి వెంటనే బదిలీ చేయాలని అర్థిస్తూ విద్యార్థులను విడుదల చేసి, న్యాయశాఖ విద్యార్థుల కోరికలను ఆమోదించాలని వారు కోరారు.

ఆగ్రా, అక్టోబరు 9. వాలుగురోజుల క్రితం తర్వాత ఆగ్రా నేడు ప్రశాంతంగా ఉంది దుకాణాలు, రెస్టారెంటులు, సినిమాహాళ్లు తెరిగి తెరవబడ్డాయి. ఫిరోజాబాద్‌పట్టణం ప్రశాంతంగానే వున్నట్లు అక్కడినుంచి వార్తలు అందాయి

నన్నూరు కాంగ్రెస్‌ను వోడించడానికి ప్రతిపక్షాలు ఎరాంటి అవకాశాన్నయినా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

కార్యవర్గం సమావేశం "ప్రశాంతంగా" జరిగిందని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మిశ్రాతో నందా, ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 : మధ్యప్రదేశ్‌లో విద్యార్థుల ఆందోళనపై రాష్ట్రమంత్రి శ్రీ డి. పి. మిశ్రాతో కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి ఎల్ నందా ప్రధాని ఇందిరా గాంధీలు నేడు సంప్రతింపులు జరిపారు.

ఉదయం కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం అనంతరం శ్రీ నందా శ్రీ మిశ్రాను కలుసుకోవేందుకు మధ్యప్రదేశ్ భవనానికి వెళ్లారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ మిశ్రా తిరిగి ఇందిరాగాంధి బృందంతోనూ చర్చించారు.

ఐదుగురు సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుల అరెస్టు

లక్నో, అక్టోబరు 9 : సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ రాజ్ నారాయణ, శ్రీ రాంసేవక్ యాదవ్‌లు సిన్న పాయింకాలం అరెస్టయినారని ఒకరాంకి నుంచి రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యాలయానికి అందిన వార్త వల్ల తెలుస్తున్నది.

బరబాంకికి 35 మైళ్ల దూరంలో ఉన్న రుదేవి వద్ద బహిరంగసభలో ఈ ఇద్దరు నాయకులు మాట్లాడుతుండగా అరెస్టు అయినట్లు వర్తమానం అందినది.

జిల్లా అధికారులు అనుమతితోనే ఈ సమావేశం ఏర్పాటు చేశారు

—o—

డెహ్రాడూన్‌లో కాలేజీలు బంద్

డెహ్రాడూన్, అక్టోబరు 9 : కనీసపు మ్యాక్సిమమ్ అన్ని విద్యాసంస్థలను 15 రోజులవరకు మూసివేయవలసిందని జిల్లా మేజిస్ట్రేటు నేడు ఉత్తర్వులు జారీ చేశారు

నగరంలో శాంతిని కాపాడడంకోసం ఈ చర్య అవసరమని అయినదని ఆయనచెప్పారు.

డి ఎ. వి. కళాశాల హాస్టల్‌లు ఖాళీ చేయవలసిందని మేజిస్ట్రేటు నిన్న ఉత్తర్వులిచ్చారు. విద్యార్థులు యిళ్లకు వెళ్లడానికి ప్రివిపాల్ డబ్బు యివ్వాలి.

పెక్కుమంది విద్యార్థి వాయకులపై అరెస్టువారెంట్‌లు జారీ అయినవి కాని వారు పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది.

—o—

గుంటూరులో సభలు, ఊరేగింపులపై నిషేధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 9. అక్టోబరు 10 వ తేదీనుంచి 12 వ తేదీవరకు గుంటూరులో పూరేగింపులు, బహిరంగసభలు జరవకూడదని నిషేధిస్తూ, గుంటూరు డి. ఎస్. పి శ్రీ కె ఎస్ రామారావు నేడు 30, 30—ఎ సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీచేశారు.

పూరేగింపులు, సభలు జరపబోవాలి ముందుగా అధికార అనుమతి పొందవలసివుంటుంది

విద్యార్థుల అల్లర్లలో కమ్యూనిస్టుల హస్తం

—శ్రీమతి కృపలానీ విమర్శ

మహేశ్వరం, అక్టోబరు 9. విద్యార్థుల అల్లర్లకు అతివాద కమ్యూనిస్టులే కారణమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నేడు ఆరోపించారు

దేశంలో అల్లోలం రేకెత్తించడంద్వారా సాంఘికరాజకీయ వ్యవస్థలు నిర్వీర్యం చేసేందుకు అతివాద కమ్యూనిస్టులు సమ్మతుచున్నదున్నారని, ఉద్యమం విద్యార్థులదవుతున్నప్పటికీ ఇక్కడ ఒక బహిరంగసభలో చెప్పారు.

—o—

బంద్ ఉద్యమంలో విద్యార్థులు చిక్కుకోటం

దేశానికి ప్రమాదకరం: శ్రీ కొమరగిరి హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 7 "వామపక్షాలు తంపెట్టిన ఆంధ్రప్రదేశ్ బంద్‌లోకి విద్యార్థులను కూడా దింపి ప్రయత్నించటం విచారకరం, ప్రమాదకరం. భారతీయ పౌరుడైన విద్యార్థులను తుచ్ఛ రాజకీయాలకోసం కీలు బొమ్మలుగా వాడుకోటం సహించరాని విషయం" అని భారతీయ జనసంఘ కేంద్ర విభాగ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు హెచ్చరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌బంద్ జరుగుతున్న సందర్భంలోనే సమ్మెలు చేయమని విద్యార్థులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు? తమ కోర్కెలు నెరవేర్చుకోవేందుకు లూ నెలోనే సమ్మెలు చేయవలసిన అవసరం ఏముంది? పీటిని చెయ్యమని ప్రోత్సహిస్తున్న వారు ఎవరు? వారి నేపథ్యం ఎవరువ్వారు? అని విద్యార్థులు సాకల్యంగా ఆలోచించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థుల కోర్కెలు సబబయినవి కావచ్చు కాని ప్రభుత్వ ఆలోచన, ఆచరణపద్ధతి కాని అవ్యవస్థమైన విద్యావిధానానికి అమాయకులైన విద్యార్థులు బలికావటం జరగ కూడదు కాని తమ భావం కాదని, కాని వాటిని శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోక, రాజకీయ పాయుకం మాయోపాయాలతో చిక్కుకొని బస్సులు, రైళ్లు తగులబెట్టటంప్రభుత్వ ఆస్తికి, పౌరజీవితానికి నష్టం కలిగించటం వంటకు పోలీసుల కాల్పులు, విద్యార్థుల మరణాలు మొదలగు విషదపరిణామాలకు దారితీయటం అత్యంత శోచనీయం అని శ్రీ కృష్ణమోహనరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

భూటాన్ భూభాగంపై చైనా దురాక్రమణ

—హిందూ మహాసభ తీవ్ర ఆందోళన

ఇండోర్, అక్టోబరు 9 : భూటాన్‌పై ఇటీలి చైనా జరిపిన దురాక్రమణ, పిటిస్థానకు అమెరికా కొత్తగా కైకొన్న సహాయం పట్ల 'తీవ్ర ఆందోళన' ప్రకటిస్తూ అఖిల భారత హిందూ మహాసభ కార్యవర్గం నేడొక తీర్మానం చేసింది

విదేశీ దురాక్రమణ నెదుర్కోవటానికి, భారత్ అణ్వాయుధాలను, అడిలర ఒడునికి ఆయుధాలను తయారు చేయాలని కార్యవర్గం కోరింది

"విజయ విధానం" అంటే పొంకులకన్న తప్పుడు అభిప్రాయం ఎల్లప్పుడు భారత్ ప్రపంచంలోని తన స్నేహితులను కోల్పోతున్నదని తీర్మానంలో పేర్కొనబడింది

అన్ని పరిణామాలకూ రక్షణ ప్రాధాన్యం గలిగా మార్చాలని, 18 మంచి 25 సంవత్సరాల వరకు వయస్సు గల యువజనులందరికి సైనిక శిక్షణ నివ్వాలని, పరిస్థితుల్లో ఉన్న భారీక పొష్టం కలిగిన హిందువులందరికీ గెరిల్లా యుద్ధంలో శిక్షణనిచ్చి వారికి ఆయుధాలు సమకూర్చాలని కార్యవర్గం కోరింది

విద్యార్థుల, అల్లర్లను సరిచేసి ప్రస్తావిస్తూ, పోలీసుల కష్టాలు, క్రమశిక్షణా రాహిత్యం, ఒక వర్గం విద్యార్థులలో ఉన్న చట్టవ్యతిరేకత్వం, విదేశీ శత్రువుల కోరికకై దేశంలో అయోమయం విచ్ఛిన్నకర అవస్థను సృష్టించవలసికి పూచుకొన్న కొన్ని సాంఘిక వ్యతిరేక శక్తుల పన్నాగాల ప్రోత్సాహం, విద్యార్థుల అల్లర్లకు ప్రధాన కారణాలుగా కార్యవర్గం పేర్కొన్నది

పోలీసులు ప్రజాసేవకులుగా ప్రవర్తించాలని ఆకాంక్షించాలని కార్యవర్గం పాలక వర్గాన్ని కోరింది

—o—

విజయవాడ, అక్టోబరు 7 : జాతీయ హైగ్లమెంటును రద్దుచేయాలని రాజ్ సమాంగ్ పథక మంత్రిమండలి తీర్మానించింది

జపాన్ సాహార్ద ప్రతినిధి వర్గం భారత్ పర్యటన

బొంబాయి, అక్టోబరు 9 జపాన్ యువజన సౌహార్ద ప్రతినిధి వర్గం, మన దేశంలో యువజనోద్యమాన్ని పరిశీలించేందుకు 17వ తేదీన భారత్ రావస్తుంది. ఈ ప్రతినిధి వర్గం నెలరోజుల పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తుంది

పశ్చిమాసియా దేశాలలో 45 రోజులు పర్యటనకై విదేశాలకు వెడుతూ త్రోవలో ఇక్కడి విమానాశ్రయంలో ఆగిన మరొక జపాన్ యువజన ప్రతినిధి వర్గం వాయకుడు తొరజిరో ఒడమురా నేడు పత్రికల వారితో మాట్లాడుతూ, జపాన్ సౌహార్ద ప్రతినిధి వర్గం భారత్‌లో పర్యటించడం ద్వారా రెండు దేశాల స్నేహసంబంధాలు మరింత పటిష్టం కాగలవన్నారు.

జపాన్ ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన యువజనశాఖవారు ఈ పర్యటనలు ఏర్పాటు చేశారు.

—o—

నాగవిద్రోహులచే కాల్పులు

సంఘర్షణలో ఇద్దరి మృతి

ఖాపోలీ, అక్టోబరు 9 - అక్టోబరు 5వ తేదీన మణిపూర్‌లోని బిలామర్‌గ్లాంగ్ పబ్ డివిజన్‌లోని కోపుసీ లోయ పెద్ద వాగ విద్రోహులు, గ్రామాల స్వచ్ఛంద దళాలకి మధ్య జరిగిన సమరంలో ఒక వాగ విద్రోహి, ఒక పౌరుడు మరణించారని నేడిక్కడకు అందిన వార్త వల్ల తెలుస్తోంది.

కుటుంబ నియంత్రణ శిక్షణా శిబిరం

శ్రీ కాకానిచే ప్రారంభోత్సవం

విజయవాడ, అక్టోబరు 8 : కుటుంబ నియంత్రణ చేసుకోవటానికి ప్రయోజనకరమైనదని ఈ సాయంకాలం ఇక్కడ కమ్యూనిస్టులలో భారత సేవక సమాజం ఆధ్వర్యాన మూడు రోజులపాటు నిర్వహించబడే కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ భారత సేవక సమాజ ఉపాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం (ఎం ఎల్ ఎ) పేర్కొన్నారు.

మన అవసరాలకు తగినట్లుగా ఆహారాన్ని ఇతర జీవిత అవసరాలు సమస్యలను సమకూర్చి ఉత్పత్తి చేసుకోలేనప్పుడు సమస్త సంతానాన్ని మాత్రం విచక్షణతో ఉత్పత్తి చేయటం న్యాయమేనా ? అని ఆయన ప్రశ్నించారు

ఈ ప్రారంభోత్సవ సభకు ప్రభుత్వ పోస్టల్ మాజీ మంత్రి పెంటెంటో డా. టి. రంగయ్య అధ్యక్షత వహించారు

అప్పోస్ సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్ ఎస్ మూర్తి స్వాగతం పలికారు శ్రీయుతులు అక్కినేని భాస్కరరావు, చెన్నుపాటి శేషగిరిరావు, దొడ్ల రామారావు ప్రసంగించారు.

శ్రీమతి డా ఆర్ ఎస్ భాస్ కుటుంబనియంత్రణ ప్రచారంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, భారతదేశంలో కృత్రిమ పద్ధతులద్వారా కుటుంబనియంత్రణ విధానానికి మతం అనుమతించదు. బుద్ధిపూర్వకంగా ఎప్పటికూడా అంగీకరించరు అన్నారు

డా. టి రంగయ్య ప్రసంగిస్తూ, ఒక్క కాథలిక్కులుతప్ప మరే ఇతర మతాలవారు ఈ ప్రచారానికి అడ్డురాలేదని వివరించేశారు శస్త్ర చికిత్స చేసుకుంటే బలహీనత వస్తుందని మామూలు చిత్కృత్యం విధులు నిర్వహించుకోలేమని చేసే ప్రచారాన్ని ఖండించారు ఇటీవల కనిపెట్టిన 'లూప్'లు శాస్త్రవిజ్ఞానం మానవాళికి ప్రసాదించిన మహావరం అన్నారు 'లూప్'లు వాడితే కాన్సరు వ్యాధి సమ్రుం దవడం పిచ్చిమాట అన్నారు

శిబిర నిర్వాహకులు శ్రీ ఆర్ ఎస్. రావు వందనసమర్పణచేశారు.

ఈ మూడు రోజులు నిర్వహించబడే కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరంలో 40 మందిని చేర్చుకోటానికి అవకాశం కల్పించారు. స్త్రీలు పురుషులు ఇందు చేరారు

శస్త్రచికిత్స విధానం పొందే పురుషులకు ఉచితంగా చేయటమేకాక ఖమ్మంజిల్లాలో ప్రభుత్వం 10 రూపాయలు ఇస్తారు స్త్రీలకు 'లూప్' నిర్వాటు ఉచితంగా అతి రహస్యంగా ఉంచుతూ జరుగుతుంది.

—o—

కుటుంబ నియంత్రణ

పీరవల్లిలో భారీ ఎత్తున కార్యక్రమం

విజయవాడ, అక్టోబర్ 9 : గన్నవరం పంచాయితీ సమితిలోని పీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు దాదాపు 900మంది మహిళలకు కుటుంబ నియంత్రణ కార్యక్రమం కింద బూపులు అమర్చారు.

గన్నవరం పంచాయితీ సమితి అధ్యక్షులు డాక్టర్ పి. ఎల్. రాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది.

అడ డాక్టర్లు కుష్టవాసి, ఎం. వి. సీత, డి. లలాదేవి, కె. జయలక్ష్మి, లక్ష్మీకాంతం, సై. వరోజిని, ఐ. సమంధరాదేవి, లోజ విక్టర్‌లు మహిళలకు బూపులు అమర్చారు

పీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారీ ఎత్తున జరిగిన ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించడంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎం. పి శర్మ, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ జి.వెంకటేశ్వరరావు మరియు డాక్టర్లు పి. భాస్కరరెడ్డి, డి. సుబ్బారావు, టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రభృతులు మాకరించారు. శాంతి బృందం వారు కూడా ఈ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడినారు.

గన్నవరం పంచాయితీ సమితి వారు నిర్వహించిన నేటి కార్యక్రమానికి దాదాపు వాలుగువేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

అతిథులకు భోజన సదుపాయాలు పీరవల్లి కన్‌వెంచ్ లంకా గోపాలరావు, మహిళా సంఘాల అధ్యక్షురాలు యువమదల సీతమ్మ ఏర్పాటు చేశారు.

పీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ పరప్రసాదరావు, వి జగ్గారెడ్డి, పెద అవుటపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రం డాక్టర్ సి. కృష్ణారావు, యు. పాండురంగారావు గన్నవరం పంచాయితీ సమితి సిబ్బంది నేటి కార్యక్రమం ఆయప్రదం కావడానికి నిరంతరాలుగా కృషి చేశారు.

—o—

కైరో సభలో కాశ్మీర్ ప్రస్తావన

పాక్ విఫల యత్నం

కైరో, అక్టోబర్9 - గత రాత్రి ఇక్కడ అంతర్జాతీయ ఇస్లామిక్ మహా సభలో "మత సమస్యగా" కాశ్మీరును గురించి ప్రస్తావించాలని పాకిస్తాన్ చేసిన యత్నాన్ని సభాధ్యక్షులు నివారం చేశారని పి టి. ఐ విలేకరి వ్రాస్తున్నాడు.

పూర్తిగా ఇస్లామిక్ మత సమస్యలను గురించి మాత్రమే చర్చించే యీ మహాసభలో కాశ్మీర్‌ను గురించి పాకిస్తాన్ ప్రస్తావించడం పట్ల సభాధ్యక్షుడు విచారం వ్యక్తం చేశారు ఈ సమస్యపై చర్చకు ఆయన వ్యతిరేకించారు.

మహాసభ తుది ప్రకటనలో కాశ్మీర్‌ను గురించి ప్రస్తావించరాదని నిర్ణయించారు

శస్త్ర చికిత్స అక్కర్లేకుండా బాధాకరమైన మొలలను కొత్త విధానంగా అణచివేయును
దురదను పోగొట్టును, బాధను నివారించును.
న్యూయార్కు—ఎల్లాన శాస్త్రీయంగా కొత్త నివారణ పద్ధతులు ప్రచారమంగా కనిపెట్టబడింది. అది మొలలను అణచివేసి దురదను పోగొట్టి, తీవ్రసందర్భములలో తప్ప శస్త్ర చికిత్స అక్కర్లేకుండా బాధను నివారించి అత్యాశ్చర్యకరమైన శక్తిగలది.
HEMATEX





గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. భాద్రపద బ. ద్వాదశి 1966 సం. అక్టోబరు 11 మంగళవారం మంగ. ద్వాదశి రా. 8 2, బుధ. వ 11 50 వర్జ్యం: సా. 6.57 మొదలు 8.23 వరకు.

1966 సం. అక్టోబరు 12 బుధవారం బుధ: త్రయోదశి: సా. 4 31, శుక్ర: వ. 9.11, వర్జ్యం: వ. 3 32 మొదలు 4 57 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరిచిన
పొరవర యత్నీయము తన మనంబునకగు దా
కొరులకు నవి పేయుకునికి
పరిరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. భాద్రపద బ. ద్వాదశి: మంగళవారం

విద్యార్థుల సమస్యలు

—o:o—

విద్యార్థులకు వున్న సమస్యలలో రెండే ప్రధానమైనవి ఒకటి, గట్టిగా చదవటం, రెండు పరీక్షలు తప్పకుండా పాసై, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రతిష్టను తెచ్చి, దేశంయొక్క అభ్యుదయ కృషిలో అడుగు పెట్టడం, ఇంతకు మించిన సమస్యలు ఏమన్నా వుంటే, అవి చిల్లర సమస్యలు వాటిని పరిష్కరించడం పెద్ద విషయం కాదు; తేలిగ్గా తేల్చుకోవచ్చు.

ఈ దృష్ట్యా మాచిన్నప్పుడు మేము దేశంలో కొన్ని రాష్ట్రాలలో ఇప్పుడు సాగుతున్న విద్యార్థుల ఆందోళనను చూస్తే ఇదేమిటా అని పిస్తుంది. ఇందులో అంతా విద్యార్థుల దోషం అని కూడా అనలేము అయితే ఆందోళన ఎందుకు జరుగుతున్నది? ఈ విషయాన్ని ప్రధానంగా ఆలోచించవలసి వుంది. కాని దేశంలో కొంత మంది రాజకీయవేత్తలు ఈ విషయాన్ని ఇట్లా పరిశీలించడం లేదు. రాజకీయప్రయోజనాలు, స్వంత ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని అతి ఉచితంగా సలహాలు ఇస్తున్నట్లు, మనస్సును పారవేసుకుంటున్నట్లు కన్పిస్తున్నది. విద్యార్థులు ఏదో మంచి కారణం వుండే ఆందోళన ప్రారంభించారని అంగీకరిద్దాము ఆ ఆందోళన, ఆ కోరికల పరిధినిదాటి, శాంతియుతమైన సమస్య అవస్థనుదాటి దౌర్జన్యంగా, ప్రజల ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడంగా, పోలీసులతో ఘర్షణకు దిగటంగా పరిణమించినప్పుడు అది విద్యార్థుల ఆందోళన స్థితి దాటి, వేరే ఉద్యమము. వేరే ఆందోళన అయిపోతున్నది పరిస్థితి ఇది అయినప్పుడు, నిజంగా నాయకత్వ లక్షణం అన్నది తమలో వున్నవారు, స్వార్థ ప్రయోజనాంక్షలేనివారు ఏమిచేయాలి? విద్యార్థులలో వివేకం ఉదయించింది, వారిలో దౌర్జన్య లక్షణం తగ్గి, తెలివి క్షీణించకుండా, దేశం యొక్క క్షేమాన్ని కుటుంబం క్షేమాన్ని ఆలోచించగల అతలోనికి వచ్చేట్లు చేయాలి శేషాన్ని కుటుంబాన్ని వదలి వారిని గురించిచేసే ఆలోచనలన్నీ వ్యర్థాలు విపరీత భావ ప్రేరితాలున్నూ మాత్రమే అవుతాయి. పిల్లలకు పెద్ద దెబ్బ పులేశాడు. చిన్న దెబ్బలు కిమరుంబాయి అంటే, అది ఎవ చెప్పించాలన్నా కష్టం అయిపోతే తన్నుకుంటాయి జీవంలో అధికంగా వున్నాయి మరి పెద్ద దెబ్బలకు పోయే విద్యార్థులకు జీతాలుకట్టి హాస్టల్ ఖర్చులు భరించి, ఇంకా ఇతరమైన ఖర్చులు కిట్టుకొని కుటుంబ జీవనం సాగించాలి అంటే ఎంత సంపాదన పరుడైన తండ్రికన్నా కష్టంగానే వుంటుంది ఈ స్థితిలో విద్యార్థులు కుటుంబ స్థితిగతులను గమనిందక, ఉద్రేకాలకు లోనై ఏమో చేస్తున్నారన్నా, ఆ చేయడంలోకూడా బుద్ధిమీరి పోతున్నారన్నా, అందుకు ఏ రకం రాజకీయ నాయకుల పెఖరులు, ప్రసంగాలు ఎంతవరకు కారణం అవుతున్నాయోకూడా ఇప్పుడు ఆలోచన చేయవలసిన అవసరం కలుగుతుంది.

విద్యార్థుల అశాంతి సామాజిక సమస్య అన్నా, అందుకు ఆర్థికము, విద్యావిధాన సంబంధము, అయిన కారణాలు వున్నాయన్నా - అవి - ఆ కారణాలు - ఈ సంవత్సరంలో ఈ సమయంలోనే ఉద్భవించినవి కావు. అనాదిగా వున్నాయి ఈ కారణాలు మరి కొంత జటిలం కావడానికి కూడా రాజకీయాలు కారణం అవుతున్నాయి ఏ మైనా ఈ కారణాలు కొత్త కాదు; క్రొత్త ఏమంటే విద్యార్థుల ఆందోళన హద్దులు మారిపోవడం అన్నది; ఇది విద్యార్థి లోకానికి గౌరవం తెచ్చేదిగా కాని, దేశ ప్రతిష్టను ఇనుమడించేదిగా గాని లేదు ఒక కారణంగా ఆలోచిస్తే, ఈ రకమైన ఆందోళనగు దిగడంలో ఈ విద్యార్థులు తమ క్షేమాన్ని తాము ఆలోచించుకుంటున్నారా, తమ బాధ్యతలను తాము గ్రహించి వ్యవహరిస్తున్నారా అనిగూడా అనిపిస్తుంది. యీ మొదలైన కొన్ని చోట్ల ఈ విద్యార్థి వుద్యమాన్ని కమ్యూనిస్టులు మొదలైన రాజకీయ పక్షాలు ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఆరోపణల నిజానిజాలను గురించి ఇదమిత్థంగా చెప్పలేము.

కాని శ్రీ ఎ కె గోపాలన్ వంటి వారి మాటల వల్ల ఈ సంబంధం లేదని అనడానికి అవకాశం కన్పించడం లేదు. విద్యార్థి సంఘాల మీద అనేక కారణాల వలన రాజకీయ పక్షాల ప్రాబల్యం తిగ్గుతూ వుంది ఇది కొన్ని ప్రయత్నాలకు ఇబ్బందిగా వుం వుంటుంది ఇప్పుడు విద్యార్థి లోకాన్ని రెచ్చగొట్టడం, వారికి వివేకాన్ని నూరిపోయడం కాక, శ్రీకృష్ణ మీనన్ లాగ అటేశయ ప్రసంగాలకు దిగడం వంటి పద్ధతులు ఈ రకమైన వాదానికి ఆధారాలుగా కూడా కన్పిస్తున్నాయి దీని వలన విద్యార్థులు దదువు పట్ల శ్రద్ధకు బదులు, ఇతరమైన అక్కరలేని ప్రవర్తనం వెల్లి విరయడం కారణం ఏర్పడుతున్నది ఇటువంటి పద్ధతుల వలన ఈ రకం నిర్ణయాల నాయకత్వ లక్షణ లోపం వ్యక్తం కావడమే కాక, విద్యార్థి లోకానికి కూడా చెరుపు జరుగుతున్నది

ఈ జరిగిన, జరుగుతున్న విద్యార్థి ఆందోళన సందర్భంలో పోలీసులు కొన్నిచోట్ల అతిగా వ్యవహరించి వుండవచ్చు అట్లా అని విద్యార్థులు అతిగా ప్రవర్తించ లేదని అర్థం కాదు కొన్ని కొన్ని చోట్ల కిమ్యూలు విధించవలసినంతవరకు పరిస్థితులు కిమరుంబాయి అంటే, అది ఎవ

ప్రపంచ ఆర్థిక విధానం: మన నాల్గవ ప్రణాళిక

1966 సంవత్సరపు ప్రపంచ కరెన్సీ వార్షికనివేదికలో ప్రపంచద్రవ్య ప్రత్యేకనిపుణుడు శ్రీ ప్రాంక్‌పికి తన నోటికలో ఇలా వ్రాశారు: 1965మే1966జూన్ మధ్య కాలంలో భారతదేశం, అర్జంటైనా, బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఈజిప్టు, ఘనా, ఇండొనేషియా, ఐవిస్సీనియా, రువాండా, దక్షిణవియత్నాం, ఉరుగ్వే, యుగోస్లావియా దేశాల ప్రజలకరెన్సీ ఆస్తులు పూర్తిగానూ పిక్కిటంగానూ హరించుకుపోయాయి అన్నారు ఇదే సమయంలో అర్జంటైనా బ్రెజిల్,ఆఫ్రికన్ స్టాన్, అల్జీరియా, బర్మా, బొలీవియా, చిలీ, కొలంబియా, కాంగో, ఈజిప్టు, భారతదేశం, ఇండొనేషియా, లావోస్, నేపాల్, పాకిస్తాన్, రొడీషియా, దక్షిణకొరియా, ఉరుగ్వే, దక్షిణవియత్నాం, యుగోస్లావియా కరెన్సీలు స్వేచ్ఛామార్కెటు విలువలో తరిత్రలోనే అత్యంత క్రిందిస్థాయికి దిగజారిపోయినవన్నారు. డాలర్ కరెన్సి పరిస్థితి సంవత్సరం క్రిందటి కంటే ఇప్పుడు మరింత దిగజారిందన్నారు మరణశయ్యయిదమన్న పౌండ్లు స్టెర్లింగు భారాన్ని గూడా తనపై వేసుకోవడంమూలంగా స్టెర్లింగు విలువను తగ్గించిన రోజునే డాలరు విలువను కూడా అదే ప్రకారం తగ్గించకతప్పనన్నారు పెట్టుబడి అమెరికా నుండి పారిపోతున్నదని ఇటీవల కొంచె సంవత్సరాలలోనే 15 లేక20వే కోట్లరూపాయల పెట్టుబడిని అమెరికా కోటీశ్వరులు అమెరికానుండి విదేశాలకు పంపివేశారన్నారు చట్టాన్ని గౌరవించే పౌరుడికి దిక్కులేకుండా పోతున్నదని కూడా పెచ్చరించారు. అధిక ధరలు, పన్నుల ఎగవేత భారం చట్టాన్ని గౌరవించే పౌరుడి మీదనే పడుతుందని భారతదేశంలో పన్నుల నమూళ్ళపై పరిశీలన చేసిన కాల్డార్ నికల్స్ 1956 లో భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు

దాదాపు 20 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా భారతదేశపు ఆర్థిక, రాజకీయ విధానం అస్తవ్యస్తంగా నడవడం గమనించడమేగాక చివరకు ఆహారపదార్థాల కూడా తమకై అర్రులు చాస్తున్నది గమనించారు అమెరికా, ఇంగ్లాండు పెట్టుబడిదారులు వారు తమ ఆర్థిక ద్రవ్యసంబంధాలు అస్తవ్యస్తులవడంవల్ల వాటినుండి బయటపడడం ఎట్లా అని రక్షణోపాయం వెదుక్కోవడం నరిపోతున్నది ఇంగ్లాండు తమ పౌండు విలువను మరింత తగ్గించుకోవడమా లేక కూలీ మజూరు కుంచించడం, ఇతర ప్రభుత్వవ్యయం తగ్గించుకోవడం, యేమి చేయడం అని తలలు పట్టుకొంటున్నారు. 1955 లో ఇంగ్లాండులోని పౌండువిలువ ధరలు 100 గా వుంటే 1960 లో 88 అయింది అదే 1966 లో 74 అయింది. అంటే ఇన్‌ఫ్లేషను అవరోహించి దిగువమటుకు చేరుకుంటున్నది మరొకవైపు వస్తువుల ధరలలో మాంద్యం వచ్చిందని తాత్కాలికం కూడా ప్రారంభం అయింది. అందుకు మార్గం పౌండువిలువ తగ్గించాలెనని ఆందోళన సాగింది. ఇదేసమయంలో అంతర్జాతీయవిలువలు గమనించితే 1955 లో 100 వుంటే 1960 లో 77 వుంటే, 1966 లో 55 కు దిగింది.

ఇక అమెరికాలో 1960 లో అన్ని ధరల ఇండెక్స్ 103 వుంటే 1966 జనైనాటికి 115 కు పెరిగింది. అంటే 12 వంతులు పెరిగింది అంటే డాలరుదర 12 వంతులు తగ్గిందన్నమాటకదా 1961 లో రక్షణ రికి మర్యాదను తెచ్చిపెట్టే విషయం? దదువుకునే రోజుల్లో విద్యార్థులలో రాజకీయాలు బలీయడం అన్నా, రాజకీయ నాయకుల అది వారి విద్యా వ్యాసంగానికి గొడ్డలి పెట్టు అని అర్థం అందువల్ల ఇప్పుడు ప్రభుత్వంవారు విద్యార్థుల కోరికలను, వారికి కల్పించవలసిన సౌకర్యాలను గురించి మాత్రమేగాక, ఈ రాజకీయ పక్షాల, నాయకుల ప్రాబల్యాలకు విద్యార్థి లోకంలోను కాకుండా వుండే పద్ధతి ఏమో ఈ వ్యవహారంలో రాజకీయ పక్షాల బాధ్యతలు ఏమిటో కూడా పరిశీలన చేసుకోవలసి వుంది

ఇప్పుడు కాంగ్రెసే కార్యవర్గం, కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో కొంత శ్రద్ధ వహిస్తున్నారు. ఇది చాలదు దేశంలో నాయకత్వం వహిస్తున్నవారు కూడా ఏ విధంగా నడిచే పక్షంలో, విద్యార్థి లోకంలో క్రమశిక్షణ ప్రబలం చెందడానికి అవకాశం ఏర్పడుతుందో కూడా ఆలోచించవలసి వుంది ఇదంతా ఒక్క బాహ్య ప్రయత్నమే కాక, అంతరంగికంగా ప్రయత్నం కూడా అవసరం అవుతున్నదని చేరుగా చెప్పవలసిన పని లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

1966 లో ఇంగ్లాండు నుండి యిండియాకు వచ్చిన వార్నర్ కిన్లెంగ్ కమిటీ తమ నివేదిక 'ఇండియా 1966'లో రూపాయి విలువ తగ్గించవలసిందిగా కోరారు. పిరికి ఇండియాకు కిన్లెంగు ఋణాలిచ్చే విషయం ఆలోచించడానికి,వారిపెట్టుబడులున్నవాటిలో అదనంగా పెట్టడానికి ఉత్సాహించబడింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ ఉత్పత్తి పెంచడానికి రూపాయిలువ తగ్గిస్తే, భారతదేశంలో ఎగుమతులు చేయవలసి వుంటుందని, అందులో ముఖ్యంగా కాఫీ, పొగాకు, తేయాకు, ఇంజనీరింగు గనులలో ముడివరుకు అయివుంటవని వాటి ఇంగ్లీషువారే యాజమాన్యం వహిస్తున్నందున రూపాయి మారకం తగ్గింపు ఇండియాలోనూ విదేశాలలోనూ తమకు లాభం వుంటుందని, అందుమూలంగా వారింగ్లాండులో ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని నరక్షకోవచ్చునని ఆశించి తమ నివేదికలో పెచ్చరించారు. అటు అమెరికా,ఇటు ఇంగ్లాండు రెండు దేశాలు పైపెచ్చు ప్రపంచబ్యాంకు వారు వీరి వారి కాళ్ళ వీరేకదా- వారూబెల్ నివేదికద్వారా కూడా రూపాయి మారకంరేటు తగ్గించమని పదేపదే పెచ్చరించారు. శక్తిపోనోయం యివ్వజాలమని బెదిరించారు. వార్షిక ప్రణాళికలో వనరులు విదేశాల నుండి అప్పటి—బహుశ యిప్పటికీ—తేలనేలేదు ఆశోక మెహతా అమెరికా వెళ్ళి వచ్చారు ఇందిరా గాంధి వెళ్ళివచ్చారు రూపాయి మారకం తగ్గితే అని బెదిరించారు చివరకు డాలరులలోనూ, పౌండులలోనూ కాకుండా రూపాయిలలో సరవరి ఎగుమతి దిగుమతులు చేసుకుంటున్న దేశాల సంబంధం యేమవుతుందనికూడా యోచించక జూన్ 6వ రూపాయి మారకంవిలువ తగ్గించాలి అన్నారు అందువల్ల ఎగుమతులు ఎక్కువ చేయవచ్చునన్నారు రూపాయి విలువ తగ్గింపు నంగీకరించిన వెంటనే అమెరికా తమ వద్ద కావలసిన తిండిగింజలు కొనవలసితే డాలర్లు యిచ్చి కొనుక్కోండి అన్నారు తూర్పు దేశాలతో సంబంధాలు మరచిపోయి గతిలేకనే కాక మతిపోయి చేసినవని అయింది. ఎగుమతులు పెంచడం అన్నారు. ఈ వార్షిక ప్రణాళిక అంతా పునర్వ్యవస్థీకరణచేసి ఎగుమతుల సిద్ధాంతంపై తయారు చేశారు.

మూడవ ప్రణాళిక కాలంలో 3812 కోట్ల వస్తువులు ఎగుమతి చేయబడినవని, ఇప్పుడు వార్షిక ప్రణాళికలో 5100 కోట్ల వస్తువులు ఎగుమతి చేయవలసిన అంచనా వేశారు. ప్లానింగు కమిషన్‌తోను మరి యితర మంత్రులతోను సంప్రదించిన తర్వాత ఈ మొత్తం రూపాయి విలువ తగ్గిన ఫలితంగా అది ఆనాటి రూపాయలు 8030 కోట్ల తుల్యం కాలేనివిలేదని అన్నారు.

ఈనాడు ఎగుమతులు యేమి చేస్తున్నారో దిగుమతులు ఏమి చేస్తున్నారో గమనించితే అసలు విషయం బోధపడుతుంది. మొదట దిగుమతులు గమనించడంఅవసరం.

దిగుమతులు
(కోట్ల రూపాయలలో)

వస్తువులు	1965—66	3వప్లాను
తిండిగింజలు	309 1	1033 0
అందులో పి ఎల్. 480)	268 0	849 0
జీడిపప్పు	15 1	58 2
ముడిపత్తి	46 2	277.8
ముడినార	5 6	23.1
ఎరువులు	44 8	160 3
ఖనిజనూనెలు	68 3	425 4
రసాయనాలు	35.3	175.6
అవుషధాలు	8.8	46 2
కలంకారు	6 6	50 4
కృత్రిమ ప్లాస్టిక్	5 8	31.3
ముడిరబ్బరు	6 0	50.1
కాగితాలు	13 4	68 6
కృత్రిమపట్టా	0 8	23.5
ఇనుము	97	493.0
ఇతర లోహాలు	68	286 5
మిషను సామానులు	419	1809 1
రవాణా సామాన్లు	70	351.2
ఇతరాలు	171.8	850 3
మొత్తం	1394 0	6208.6

ఇందులో ఏ దేశమైనా స్వయంపోషకంగా వుండవలెనే కాదు, మనవలెనంటే ఆహారధాన్యాలు పండించుకోవాలి. గాంధిజీ వాయుకత్వాన స్వాతంత్ర్యం సాధించినదేశం అమెరికానుండి మూడవ ప్రణాళికలో 277 కోట్ల విలువలోపే ప్రత్యేక పెట్టుబడులంటే శూన్యగాలేదా సంవత్సరానికి 58 కోట్లుకూడా తెప్పించ కలేని. ఈ రెండు సంవత్సరానికి 370 కోట్ల విలువచేస్తున్నవి. 20 శాతం తిండిగింజలంద పోతున్నది ఇక మిగిలి ది 1000 కోట్లే కదా ఎగుమతులు దాదాపు 809 కోట్లు వుంటున్నవి. అంటే 200 కోట్ల, లేదా వుంటుంది సోవియట్ యూనియన్ మరి పశ్చిమ యూరోప్ దేశాల ఎగుమతులు పెరుగుతున్నవి కదా 1959లో 34 కోట్లుగావున్న సోవియట్ దేశపు ఇండియాకు 1965 లో 75 కోట్లు అయినవి అట్లే ఇండియానుండి ఎగుమతులు 62 కోట్లనుండి 164 కోట్లకు పెరిగినవి

అయితే ఈ వార్షిక ప్రణాళిక ప్రతిపదిక ఎగుమతులపెంపుదలపై ఆధారపడినే రూపొందరపడనప్పుడు మూడవ ప్రణాళిక కాలమంతా ఎగుమతులు చేస్తే 3812 కోట్ల కన్నా చేయలేకపోయారు మరి ఈ నాల్గవ ప్రణాళికలో 5100 కోట్ల కాదు, రూపాయి ధర పడిపోయినందున 8030 కోట్లు చేయవలెనంటే రెండంతలు కాదే, రెండున్నర అంతలు అప్పటిధరలతోనున్న వస్తువులు ఎగుమతి చేయడం అంటే ఎంత సాహసమో- అసాధ్యమో ఆలోచించవలసివుంది

అంతేకాదు ఈ ఎగుమతులు చేయవలసిన వస్తువులు తేయాకు, ఇనుపముట్టి, ఇంజనీరింగు సామాన్లు, అముఖ్యమైన గడిమానెలు, పిట్టు,చేపలు, పొగాకు (ముడి) దూది,గుడ్డలు, ఇనుము, ఉక్కు, రసాయనాలు, చక్కెర, కాఫీ, సుగంధద్రవ్యాలు, కొబ్బరినార, చేతితో తయారు చేసిన వస్తువులు వీటిని ఉత్పత్తి చేయడంలో క్రమశిక్షణ, త్యాగం అవసరం అన్నారు. ఈ వస్తువుల ధరలు వివిధ దేశాలకు పంపేటాటిలో పోటీగావుంటే దేశంలో ఈ వస్తువులు పెరుగుతుండడం అవసరం అనికూడా ఉద్బోధించారు. ఎగుమతి చేసిన వస్తువుల ఉత్పత్తిలోపాలలో చేసేవి మిషనరీ సామాన్లు, రసాయనిక పదార్థాలపై కేంద్రీకరించ వలెనన్నారు.

ఈ ఉత్పత్తులను తలంచుకున్నప్పుడు మన దేశ పరిశ్రమలు — వాటి ఆధిపత్యం గమనించవలసిన విషయం ఇండియా స్వాతంత్ర్యం ప్రకటన చేసిన రోజున ఇండియాలో విదేశీ పెట్టుబడులు 246 కోట్ల విలువగలవి వున్నవి. అవే ఇప్పుడు అంటే 1965 నాటికి 825 85 కోట్లకు పెరిగినవి అందులో బ్రిటిషువారివి 513 68 కోట్ల విలువవి, అమెరికావి 137.71 కోట్ల విలువవి,మిగతావి ఇతర దేశాలవారివి ఉన్నవి ఇందులో అన్నీ దాదాపు ప్రవేటు వ్యాపారస్థులవే. (110 కోట్ల్ని మినహా) ఇందులో 1962 నాటికి (ఇప్పటి వివరాలు లభించలేదు) బ్రిటిషువారి పెట్టుబళ్ళు లక్షలోటలు, తేయాకు, కాఫీ, పొగాకు తోటలలో 109 కోట్లున్నూ,గనులలో 12కోట్లున్నూ, పెట్రోలియంలో 108 కోట్లు, మిషనరీలుగైరాతయారుచేసే మానీ ఫాక్చరింగులో 159 కోట్లున్నూ పెట్టుబడులున్నవి ఈ సంవత్సరం మొదటిలో వచ్చిన వార్నర్ కిన్లెంగ్ కమిటివారి ఈ బ్రిటిష్ పరిశ్రమల అదనంగా ఎంతెంతమొత్తాలు పెచ్చించారో తెలియదు ఇది విదేశాల వ్యాపారస్థుల ఇష్టపోటీలో వున్న పరిశ్రమలు ఎగుమతుల వస్తువులు వీరి చేతనే ఉత్పత్తికావలసి వుంది.

ఇదిగాక విదేశాల కంపెనీలు మనదేశపు కంపెనీలతో కలిసి (కొలాబరేట్) అయి ఏర్పడిన కంపెనీలు వున్నవి. వ్యాపారాలు వున్నవి వాటిలో ఆయా దేశాల వ్యాపారస్థుల పెట్టుబడులు ఈ క్రింది విధంగా 1965—66 నాటికి ఉన్నవి. అగ్రిమెంటులోని వివరాలు తెలియవు.

విదేశీ వ్యాపారుల మిలాకత్
(1965—66 నాటికి అగ్రిమెంట్లు)

దేశం.	అగ్రిమెంట్లు
ఇంగ్లాండు	606
అమెరికా	419
పశ్చిమజర్మనీ	365
జపాను	196
ఇతరదేశాలు	588
మొత్తం	2174

తూర్పుయూరోప్ దేశాలవికూడా వున్నా అవి సోషలిస్టు దేశాలైనందున సరాసరి ప్రభుత్వ రంగంలో ప్రభుత్వపరం అయిపోయినవి. ఈ విధంగావున్న పరిస్థితులలో ఎగుమతులు అభివృద్ధి చేయడం ఎవరిచేతికి పోతున్నదో ఆర్థికవిధానం ఏమైతున్నదో గమనించవలసి వుంది.

మన దేశంలో గుత్తవ్యాపారులు పెరిగిన సంగతి తెలిసిందే అదే మనో అవీ చేసే కమిటి, గుత్తవ్యాపారాల కమిషనులు తెల్పిన విషయం. ప్రథమప్లానింగువాటికి దాదాపు300కోట్లను మించని పెట్టు బడులున్న కంపెనీలు ఈనాడు దాదాపు 5000 కోట్ల పెట్టుబడులుగల వ్యాపారసంస్థలుగా వర్ధిల్లినవి. కాని ప్రభుత్వ పరంగా పెట్టుబడులు ఏర్పడినవని పైన ఉదహరించిన పెట్టుబడులు మొదటిప్లానులో 1390 రెండవ ప్లానుకు 3470 అయి వార్షిక ప్లానుకు 6881కోట్ల రూపాయలు అయినవి,ప్రభుత్వలెక్కలలో కాపిటల్ లెక్కలు క్రిందకట్టే ప్రాజెక్టులు,భవనాలు, పరికరాలు పరిశ్రమలు వున్నవేకాని అచ్చంగా ప్రభుత్వ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడులు భారీగా కుందురుగాక ప్రభుత్వరంగంలో రైల్వేలపై 2435 కోట్ల పెట్టుబడివుంది. కేంద్ర ప్రభుత్వం పరంగావున్న సంస్థలు పారిశ్రామిక వ్యాపార సంస్థలు క్రింద పెట్టు బడులుగా 1966 ఏప్రిల్ 1వ తేదీకి 1540కోట్లు పెట్టుబడి ఉన్నట్లు తేలుతున్నది

ఈ వాటి వార్షిక ప్రణాళికలో కొట్లనవి నట్లు అగుపడే నూతన విషయం పబ్లిరంగంను, ప్రవేటు రంగంను ప్రత్యేకమైన స్థానం యివ్వడం మొదటి రెండు ప్రణాళికలో అనగా ప్రవేటు రంగంలో మూడవ ప్రణాళికలో సూచనమాత్రంగా యివ్వడం జరిగింది వార్షిక ప్రణాళికలో సమానస్థానాలు యివ్వడం జరిగింది ఇది అంతా ఈ ఎగుమతులు దిగుమతులు సిద్ధాంతంవల్ల తప్పనిసరి కలిగించుకున్నట్లు అగుపడుతుంది

ఇప్పుడు మనం మూడవ ప్రణాళిక ముగించుకొని నాల్గవప్రణాళిక ప్రథమ సంవత్సరంలో వున్నాం. నాల్గవ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలకు ప్రత్యేకంగా ఒక వార్షిక ప్లాను అంటూ తయారు చేశారు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్లాను తయారు చేయడం-అంటే వార్షిక బడ్జెటు కన్నా ప్రత్యేకత ఏమీ వుండదు. కాని పంచవర్ష ప్రణాళికలు వార్షిక ప్రణాళికలు వుంటే అప్పుడు ద్వైధ్యంగా కనుపించుచుని. ఈ మొదటి వార్షిక ప్రణాళిక పబ్లిక్ రంగానికి మాత్రమే పరిమితం చేయబడింది ప్రథమ సంవత్సరానికి 248 54 కోట్లుగా నిర్ణయించి కేంద్రం క్రింద 1089 కోట్లు రాష్ట్రాలకు 931 72 కోట్లు రాష్ట్రపాలిత ప్రాంతాలకు 60 45 గా నిర్ణయించారు. రాష్ట్రాలవారీ నిర్ణయంలో ఆంధ్రప్రదేశ్ వార్షిక అయిదవ సంవత్సరంలో 114 కోట్లు వ్యయం చేసివుండగా ఈ నాల్గవప్రణాళికా మొదటి సంవత్సరంకు 79 23 కోట్లు మాత్రమే నిర్ణయించారు 114 ఎక్కడ 79 ఎక్కడ ఇదేట్లానో? ఈ పరితాపంగానే ప్రాజక్టులమీద మందగించిపోయినవి

ఇప్పుడు యిచ్చిన నాల్గవప్రణాళిక ముసాయిదాలో ఈ 2081 54 కోట్లను 2400 కోట్లుచేసి అనేకు మొత్తాలలో కలపకుండా మి తా నాల్గు సంవత్సరాలను ప్రభుత్వ రంగంలోను ప్రవేటు రంగంలో అయిదు సంవత్సరాలకున్నూ కలిపి అంచనాలు యిచ్చారు. సోషలిజంకు పురోగమనమని ప్రభుత్వ రంగం విస్తృతం చేయవలెనని ఆశలు ఆశయాల ఒకవైపు ప్రకటించుకూ, ప్రవేటురంగానికి ఇంత ప్రాముఖ్యత యివ్వడం నిజంగా యోజనలోని యోజన తెల్పుకోకుండా వున్నాము.

వస్తువులు అగుపడే నూతన విషయం పబ్లిరంగంను, ప్రవేటు రంగంను ప్రత్యేకమైన స్థానం యివ్వడం మొదటి రెండు ప్రణాళికలో అనగా ప్రవేటు రంగం మూడవ ప్రణాళికలో సూచనమాత్రంగా యివ్వడం జరిగింది వార్షిక ప్రణాళికలో సమానస్థానాలు యివ్వడం జరిగింది ఇది అంతా ఈ ఎగుమతులు దిగుమతులు సిద్ధాంతంవల్ల తప్పనిసరి కలిగించుకున్నట్లు అగుపడుతుంది

ఇప్పుడు మనం మూడవ ప్రణాళిక ముగించుకొని నాల్గవప్రణాళిక ప్రథమ సంవత్సరంలో వున్నాం. నాల్గవ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలకు ప్రత్యేకంగా ఒక వార్షిక ప్లాను అంటూ తయారు చేశారు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్లాను తయారు చేయడం-అంటే వార్షిక బడ్జెటు కన్నా ప్రత్యేకత ఏమీ వుండదు. కాని పంచవర్ష ప్రణాళికలు వార్షిక ప్రణాళికలు వుంటే అప్పుడు ద్వైధ్యంగా కనుపించుచుని. ఈ మొదటి వార్షిక ప్రణాళిక పబ్లిక్ రంగానికి మాత్రమే పరిమితం చేయబడింది ప్రథమ సంవత్సరానికి 248 54 కోట్లుగా నిర్ణయించి కేంద్రం క్రింద 1089 కోట్లు రాష్ట్రాలకు 931 72 కోట్లు రాష్ట్రపాలిత ప్రాంతాలకు 60 45 గా నిర్ణయించారు. రాష్ట్రాలవారీ నిర్ణయంలో ఆంధ్రప్రదేశ్ వార్షిక అయిదవ సంవత్సరంలో 114 కోట్లు వ్యయం చేసివుండగా ఈ నాల్గవప్రణాళికా మొదటి సంవత్సరంకు 79 23 కోట్లు మాత్రమే నిర్ణయించారు 114 ఎక్కడ 79 ఎక్కడ ఇదేట్లానో? ఈ పరితాపంగానే ప్రాజక్టులమీద మందగించిపోయినవి

ఇప్పుడు యిచ్చిన నాల్గవప్రణాళిక ముసాయిదాలో ఈ 2081 54 కోట్లను 2400 కోట్లుచేసి అనేకు మొత్తాలలో కలపకుండా మి తా నాల్గు సంవత్సరాలను ప్రభుత్వ రంగంలోను ప్రవేటు రంగంలో అయిదు సంవత్సరాలకున్నూ కలిపి అంచనాలు యిచ్చారు. సోషలిజంకు పురోగమనమని ప్రభుత్వ రంగం విస్తృతం చేయవలెనని ఆశలు ఆశయాల ఒకవైపు ప్రకటించుకూ, ప్రవేటురంగానికి ఇంత ప్రాముఖ్యత యివ్వడం నిజంగా యోజనలోని యోజన తెల్పుకోకుండా వున్నాము.

కేంద్రం, రాష్ట్రాలకు జాతీయ ప్రభుత్వం

ఏర్పాటుకు కృషి జరగాలని మెహతాబ్ విజ ప్తి

కటక్, అక్టోబర్ 10: కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ జాతీయప్రభుత్వం ఏర్పాటు చేయాలనే దోరణిలో అన్ని రాజకీయపక్షాలు ఆలోచించాలని జనకాంగ్రెస్ నాయకుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు పేర్కొన్నారు

తేంలో బుధవారం చట్టాన్ని ఉల్లంఘించడం,దేవుర్యాలు ఎక్కువయ్యాయనీ వీటినివిమర్శించటానికిఅధికారపక్షానికి శక్తి సహనం అవసరమని, ఇవి అధికారపక్షానికి లోపించాయని ఒక ప్రకటనలో శ్రీ మెహతాబ్ విమర్శించారు.

ఇతరుల భావాలు వినాలని, ఇతరులకు చోటు కల్పించాలనే దోరణిని కాంగ్రెసులో కనిపించటం లేదు అది ఇప్పుడు నిరసకుశంగా తయారైనదని ఆయన విమర్శించారు

ప్రజాస్వామ్య వ్యవస్థ ఆమోదించబడిన దేశంలో జాతీయ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల సహకారం, సమిధ రాజకీయపక్షాల సహకారం అవసరము

లేఖలు

దండుగమారి తైచుంగ్ నేటివ్-1

అయ్యా,

తైచుంగ్‌నేటివ్—1 అనే పరివంగడము పిలిప్పీన్స్ దీవులనుంచి మన ప్రభుత్వం తుపురు శ్రీ గూడూరి వెంకటపలంగారు పంపించి ఎకరము1 కి 40 బస్తాలు ధాన్యం పండునని రైతాంగమునకు ప్రోత్సాహము చేసిరి. దీని మూడు టన్నుల గింజలు విజయవాడ ద్వారా రైతాంగములో ప్రచారములు ఎక్కువ జరుగుటవలన రైతాంగమంతయు ఎకరమునకు 40బస్తాలు పండించి ఆ విధంగా ఆర్థిక లాభం పొందవచ్చుననే ఉద్దేశ్యములో తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన బ్యాంకు క్లబ్‌లో బయలువెళ్లించి మెంబరుగా చేరిమి 1965 ఏప్రిలలో రెండు పంటగా మా గ్రామములో సాగుచేసి ఎకరము 1 కి 28 30 బస్తాలకు పండించితిమి ఆ పండిన ధాన్యంతయుకేంద్ర విత్తనాల సంస్థవారు బస్తా 1 కి 40 చొ॥ ధరకు గింజలుంచి కొని పాలి మింపాయింపుతో మాకు సొమ్ము చెల్లించేస్తారు.

ఎందుచేతనో ఆంధ్రదేశ వ్యవసాయ పర్యవేక్షకులు తైచుంగ్‌నేటివ్—1 సాగుచేయుటలో చాల చిక్కులున్నవని, సాగు చేయుటకు అనేక కారణములగా కథలు చెప్పుచూ పచ్చిరి "నిజానికి" అనే ప

** మా ర్కె ట్ ధ రలు **

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 10 కి జరు ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. పచ్చి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	118—123
5. కందులు	80—88
6. ఎర్రకందులు (చిన్నవి)	75—82
7. పెసలు	103—106
8. మినుములు	120—123
9. శనగలు	
10. తువరలు	150—162
11. ఉలవలు	85—90
12. బెల్లము	55—80
13. మిర్చి	450—725
14. చింతపండు	125—175
15. ఉల్లిగడ్డ	38—45
16. గోధుమలు	135—150
17. ఎర్ర గోధుమలు	100—105
18. మక్క గోధుమలు	—
19. కుసుమలు	120—123
20. నువ్వులు	190—240
21. ఇలాతి నలుపు చిన్నది	90—176
22. ఇలాతి నలుపు పెద్దది	250—255
23. ఆముదాలు	130—136
24. వ్రత్తి గింజలు	74—84
25. మంచిమావి	40—50
26. పెద్ద కందిపప్పు	116—118
27. చిన్న కంది పప్పు	105—107
28. మినప్పప్పు	150—158
29. పెసరపప్పు	130—136
30. శనగపప్పు	
31 కిరాణాపప్పు	115—123
32 అంకపప్పు	
33 ధనియాలు	160 -255
34. ఇలాతికాయ	90—106

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 10 సముద్రాల రామచంద్రయ్య, వెండి ఇంగారం, పరుకుడు, సిటి యూబిల్ బజార్, హైదరాబాద్, పిన్ నంబరు 43080

1. వెండి 1 కిలోగ్రాము రు. 352—00
2. వెండి 10 గ్రాములు రు. 3—60

వ్యవసాయ వసు ధరలు

విజయవాడ,10—10—66 విజయవాడ రీజినల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టరు 7—10—66 వాడ అందజేసిన ఉత్పత్తి దారుల నుండి కొనుగోలుచేయు ధరల (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220 పౌండ్ల తూనికలు).

ధాన్యం

నంబర్లు :	75 కి.	100 "
విజయవాడ	రు 35 25	47 00
కాకినాడ	35 25	47 00
చిత్తూరు	—	—
అక్కుర్లు :		
విజయవాడ	29.25	39 00
తాడేపల్లి గూడెం	29.25	39 00
కాకినాడ	29 25	39 00
ఆముదాలవలస	—	—
నవ్వుకున్న కొటు కొ		
తాడేపల్లిగూడెం	32.25	43 00
నవ్వులు		
ఆముదాలవలస	—	—
మొలకొలకులు :		
నెల్లూరు	35 25	47 00

మిల్లు బియ్యం

నంబర్లు	100 "
విజయవాడ	76 00
కాకినాడ	76.02
అక్కుర్లు :	
విజయవాడ	63 45
తాడేపల్లిగూడెం	63 45
కాకినాడ	63 45
ఆముదాలవలస	—
నువ్వు కున్న కొటుకున	
తాడేపల్లిగూడెం	69 73
నంబర్లు వియారు	—
నవ్వులు ఆముదాలవలస	—
మొలకొలకులు నెల్లూరు	76 02

పేరుకు నగ

కాయలు విజయవాడ	—
నంద్యాల	—
ఆదోని	146 2
విజయనగరం	100
నువ్వు విజయవ	193 7
నంద్యాల	—
ఆదోని	194
విజయనగరం	200
నూనె విజయ	415 3
నంద్యాల	—
ఆదోని	20 00
విజయనగరం	409 00

ఆవరా

కందులు: విజయ	78 00
గుంటూరు	82 00
ఆముదాలవల	—
పిసుములు విజ	120 00
గుంటూరు	120 00
ఆముదాలవల	1 7 00
పెసలు: విజయవ	99 00
గుంటూరు	98.00
ఆముదాలవల	95 00
పాలపట్నం	—
నవుకలు : విజయ	140.00

జొన్నలు

శ్రీకాకుళం	తెల్లవి :	61 21
నంద్యాల	పచ్చవి	—

బెల్లం

హిందూపురం	మొదటిరకం	110 00
	మూడవరకం	93 00
చిత్తూరు :	మొదటి రకం	—
	మూడవరకం	71.00
తాడేపల్లిగూడెంలో .	మొదటిరకం	99 00
	రెండవరకం	—
	మూడవరకం	85.00
అనకాపల్లిలో :	మొదటిరకం	92.50
	మూడవరకం	87.50

జీడిపప్పు

టుపాలెం	అమెరికన్‌రకం	1200.00
	దేశవాళి	1054 54
	బద్దలు	936 36
	ముక్కలు	813 64

మిర్చి

గుంటూరు	జి 2. ఒకటవరకం	700.00
	జి రెండు 2వ రకం	680 00
	జి 2. చర్ల రకం	—

నెయ్యి

	వల్లాడు	దేవాలి
గుంటూరులో	780 00	770 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి.	పాతవి :
విజయవాడ :	320 00	375 00
రాజమండ్రి :	325 0	375 00
పాలకొల్లు :	265 00	340 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	105.50
	కాస్పూరు	123 00
	దుంపలు	97 25
కడపలో :	కొమ్ములు	110 00
	దుంపలు	95.00

జనపనార

విజయవగరం.	మొదటిరకం	109 85
	రెండవరకం	104 49
	మూడవరకం	93.77
ఆముదాలవలసలో	మొదటి రకం	104 00
	రెండవరకం	96 00
	మూడవరకం	90.00

—o—

హిందీ సినీనటులకు ఫిలిం జర్నలిస్టుల సంఘం బహుమతులు

ముఖ్యమంత్రిచే ప్రదానం

హైదరాబాద్, అక్టోబర్ 9 హిందీ చిత్రాలలో ఉత్తమ పాత్రధారులకు ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం జర్నలిస్టుల సంఘం ఏటా ఇచ్చే బహుమతులను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి ఇక్కడ ఏర్పాటైన ఒక సభలో ఎంచిపెట్టారు.

సునీల్‌దత్, సాధన, బాలరాజ్ సహనీ, అనిల్ చటర్జీ, దేవ్‌ముఖర్జీ, బి ఆర్ చోప్రా, యాష్ చోప్రా, రవి, జేబీ పరీదా, తదితరులు బహుమతులు స్వీకరించి తమకు జరిగిన గౌరవానికి హైదరాబాద్ వారవాసులకు కృతజ్ఞత తెలిపారు

మేయర్, శ్రీ అక్బర్ అలీఖాన్ మాట్లాడుతూ హైదరాబాద్‌నగరం శీఘ్రంగా తెలుగు హిందీ కలసి చిత్రాలకు కేంద్రం అవుతోందన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, తాము తరచు సినిమాలకు వెడుతూంటామనీ, హిందీ తమకు అంతగా రాకపోయినా, ఎక్కువ హిందీచిత్రాలు చూచామనీ అన్నారు.

జర్మనీ సమస్యను పక్కకు నెట్టే ధోరణి

జాన్సన్ వ్యక్తపరచినట్లు ఎర్‌హార్డ్ విమర్శ

న్యూయార్క్, అక్టోబరు 10 : జర్మనీ ఏకీకరణ సమస్య పత్యరంగా పరిష్కారం కాక పోయినప్పటికీ తూర్పు, పశ్చిమ రాజ్యాల సంబంధాలను సడలించడానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తున్నదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్ నిన్న ఇక్కడ విమర్శించారు.

యూరప్‌లో ఏసమస్యఅయినా పరిష్కారం కావాలంటే, ముందు జర్మనీ ఏకీకరణ సమస్య పరిష్కారంకాక తప్పదని ఆయన చెప్పారు

(అమెరికా అధ్యక్షుడు జాన్సన్ గత శుక్రవారంనాడు న్యూయార్క్‌లో తన ప్రభుత్వ విధానాలపై మవ్రలికమైన ప్రకటన చేస్తూ, మధ్య యూరపులో సైన్యాలను తగ్గించాలని సూచించడంతోపాటు, సోషలిస్టు కూటమితో సామరస్యాన్ని సాధించడం అవసరమని నొక్కి చెప్పారు)

పశ్చిమ జర్మనీ అధికార పక్షమైన క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ సమావేశంలో ఎర్‌హార్డ్ నిన్న ప్రసంగిస్తూ, జర్మనీ ఏకీకరణ సమస్యను సంబంధ్ధ స్థితిలో వుంచి, తూర్పు, పశ్చిమరాజ్యాల మధ్య ఒడంబడికకు కుదుర్చుకోవాలని జాన్సన్ అభిలషిస్తున్నట్లు ఆయన ప్రసంగంలోని కొన్ని అంశాల ద్వారా వ్యక్తమవుతోందని చెప్పారు

తన శత్రువక్షంనుండి ఏమారణాయుధాల వల్ల ప్రమాదం ఏర్పడిందో, అట్టి ఆయుధాలే జర్మనీ భద్రతకు సమకూర్చు కొనడం అవసరమని ఎర్‌హార్డ్ ఉద్ఘాటించారు

—o—

జాతీయసమైక్యానికి ముస్లింల కృషి

బ్యాంగ్‌కాక్ సభలో జకీర్ హుస్సేన్ ఉద్బోధ

బ్యాంగ్‌కాక్, అక్టోబరు 10 : ముస్లింలు ఏ దేశానికి చెందినవారైనా, అన్ని మతాలవారిని సమైక్యపరచి, సౌభ్రాతృత్వం పాదుపొందడానికి కృషిచేయాలని, లేనిపక్షంలోవారు తమ జీవిత ధ్యేయాన్ని విస్మరించినవారు కాగలరని భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఉద్బోధించారు

నిన్న ఇక్కడ థాయ్ ముస్లిం సంఘంవారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, భారతదేశంలో నివసిస్తున్న సుమారు ఆరుకోట్లమంది ముస్లింలు మత స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తున్నారని, వారి స్థానం పూర్తిగా గుర్తించబడిందని, ఆయన పేర్కొన్నారు

థాయ్‌లాండ్‌లో నివసిస్తున్న 30 లక్షల మంది ముస్లింలుకూడా మత స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారు

నిన్న ఉదయం డాక్టర్ జకీర్‌హుస్సేన్ బాంగ్‌కాక్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు.

వియత్నామ్‌లో సమితి జోక్యానికి జాన్సన్ యత్నం

థాంట్‌తో సమావేశంపై టాస్ వ్యాఖ్య

మాస్కో, అక్టోబరు 9 సమితి ప్రధాన కార్యదర్శితో అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న తలవనితలంపుగా కలుసుకొని సంభాషణలో జరపడం, వియత్నామ్ సమస్యపై అమెరికా శాంతి వాంఛ ఉన్నత స్థాయికి చేరినట్లుగా భావించ వచ్చునని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' అభివర్ణించింది.

అమెరికా శాంతివాంఛకు ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సంపాదించుకునేందుకు, వియత్నామ్‌తో శాంతి యత్న పరిష్కారాన్ని సాధించేందుకు ఈ సమావేశం ఉద్దేశించ బడినదని సమితిలో 'టాస్' విలేఖరి పేర్కొన్నాడు.

వియత్నామ్ సమస్యల్ సమితి జోక్యానికి కూడా జాన్సన్, థాంట్‌ల సమావేశం ఉద్దేశించ బడిందని ఈ విలేఖరి అన్నాడు

తొమ్మిది ఆస్పత్రులకు నిపుణుల నియామకం

వైద్యశాఖడైరెక్టరు కార్యాలయం ఆలోచన

హైదరాబాదు, అక్టోబరు 8 : రాజధానిలోని ఆస్పత్రులలో రద్దీని తగ్గించుటకు బాధలోవున్న ప్రజలకు నిపుణుల సేవను సమకూర్చుటకుగాను జిల్లాకేంద్రాలలోని ఆస్పత్రులలో తొమ్మిదిమంది నిపుణులను నియమించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యసేవల డైరెక్టరు కార్యాలయం ఆలోచిస్తున్నది. ఇప్పుడు ఈ సౌకర్యం లేనిచోట్ల ఈ నియామకాలు జరుగుతాయి ఈ ప్రదేశాలలో ఫిజీషియన్లు, సర్జనులు, అన్వర్‌మూలజిస్టులు, వధాలజిస్టులు వుంటారు

హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలలోని కొన్ని ప్రధానమైన ఆస్పత్రుల స్థాయిని కూడా పెంచించి కేంద్ర ఆస్పత్రులలోని నిపుణులు వారంలో కొన్నిరోజులు ఈ ఆస్పత్రులలో వుండే ఏర్పాటును కూడా ఆలోచిస్తున్నారు అప్పుడు నిపుణుల సలహా కావలసిన రోగులు కేంద్ర ఆస్పత్రులవరకు రావలసిన అవసరం వుండదు. ఇంకా ప్రత్యేక చికిత్స అవసరమైనప్పుడు మాత్రమే నిపుణుల నియామకం జరిగిన ఆస్పత్రులవున్న ప్రాంతాలలోని వారు హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రులకు రావలసి వుంటుంది.

ప్రస్తుతము, సగటున ఉస్మానియా ఆస్పత్రిలో వచ్చిపోయేరోగుల సంఖ్య 4 వేల వరకు వుంది వీరిలో 2 వేలమంది పాతవారుగాను, 2 వేలమంది కొత్తవారుగాను వుంటున్నారు. రోగులను శ్రద్ధగా పరిశీలించటానికి డాక్టర్లకు వీలులేకుండా వుంటున్నది.

ఈ సంవత్సరం అమలు జరుపదలచిన ఈ ప్రతిపాదన ఫలితంగా హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రులకు వత్తిడి తగ్గగలదని ఆశించబడుతున్నది

—o—

ఢిల్లీలో క్రైస్తవ మతాధిపతుల మహాసభ

13 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 9 క్రైస్తవ మత కార్యకలాపాలలో సేవాభావాన్ని ఉద్దీప్తం చేసేందుకు కొత్తగా చర్యలు తీసుకునే నిమిత్తమై చర్చించడానికి దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన సుమారు వందమంది కాథలిక్ బిషప్‌లు ఈ నెల 13వ తేదీనుండి వారం రోజులపాటు ఇక్కడ సమావేశాలు జరుపనున్నారు.

ఈ సమావేశాలకు వెలెరియన్ కార్డినల్ గ్రేషియస్ అధ్యక్షత వహిస్తారు.

దేశంలోని 70 లక్షల మంది కాథలిక్‌లకు ఆధ్యాత్మిక నాయకత్వం వహిస్తున్న నూరుమంది బిషప్‌లు చిర్య, సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు శాశ్వత సంస్థలను నెలకొల్పే సమస్యపై చర్చిస్తారు. కుల మత, వర్గాలతో నిమిత్తము లేకుండా, ప్రజల ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని సమన్వయపూర్వకంగా ప్రజాహిత కార్యక్రమాలనిర్వహణకు బిషప్‌లు, సహాధిపతులతో సంయుక్త సంఘాన్ని ఈ మహాసభలో ఏర్పాటు చేస్తారు. సుమారుమంది బిషప్‌లు ఢిల్లీలో ఉండగా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొంటారు.

—o—

బొంబాయి, అక్టోబరు 9 మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు సమస్య పరిశీలనకు ఏకసభ్య సంఘాన్ని నియమించడానికి కాంగ్రెస్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయంవల్ల తమ మంత్రివర్గ సహచరులు పూర్తిగా సంతృప్తిపొందారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేటిరాత్రి పత్రికా విలేకరులకు చెప్పారు.

కెనరా బ్యాంకు వజ్రోత్సవాలు

సిబ్బందికి సదుపాయాలు

మద్రాసు, అక్టోబరు 7 : కెనరాబ్యాంకు వజ్రోత్సవాల సందర్భంలో యజమానులకు సిబ్బందికి మధ్యగల సద్భావాన్ని పురస్కరించుకొని సిబ్బంది సభ్యులకు ప్రత్యేక వజ్రోత్సవ భత్యం యివ్వడమైందని కెనరాబ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. పి. జి ప్రభు రాత్రి లుక్కడ పత్రికా ప్రతినిధులగోష్ఠిలో చెప్పడించారు

ఇంకా యీ బ్యాంకు యొక్క మొదటి బ్రాంచి తెరువబడిన మంగుళూరులో బాలల గ్రంథాలయము, ఆటవస్తువుల కేంద్రాలను ప్రారంభించటానికి బ్యాంకు స్వాధికారాల పథకంక్రింద సబార్డినేట్ సిబ్బందికి పొదుపు పదుపాయాలు కల్పించటానికి 15 విశ్వవిద్యాలయాల్లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యే, కామర్సుపట్టభద్రులకు రు 100 చొప్పున నగదు బహుమతులు యివ్వటానికి గూడా బ్యాంకు యజమానులు నిర్ణయించినట్లు శ్రీ ప్రభు తెలియజేశారు మరికొన్ని సహాయ కార్యక్రమాలను గూడా ఆయన ప్రకటించారు.

మంగుళూరులు 60 సంవత్సరాలక్రిందట ప్రారంభమైన కెనరాబ్యాంకు దినదినాభివృద్ధిచెందుతూ నేడు రు 110 కోట్ల పైచిలుకు, ద్రవ్యాధారాలను కూర్చుకొన్నదని ఆయన చెప్పారు

బ్యాంకు వజ్రోత్సవాలను మైసూర్ గవర్నర్ శ్రీ వి వి గిరి 1966 ఆగస్టు 27 వ బెంగుళూరులో ప్రారంభోత్సవం చేశారనీ, యీ ఉత్సవాలు త్వరలో మదరాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మంగుళూర్ నగరాల్లో జరుగనున్నాయని శ్రీ ప్రభు తెలియజేశారు మదరాస్‌లోనిర్వాహకైన యీ ఉత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారన్నారు.

రా ష్ట్ర వా ర్తలు

పాలపొడి దుర్వినియోగం

ఖమ్మం జిల్లాలో 11 మంది ఉపాధ్యాయుల సస్పెన్షన్

ఖమ్మం, అక్టోబరు 9 విదేశ సహాయ కార్యక్రమం క్రింద సరఫరా చేయబడిన పాలపొడిని దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై 11 మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు జిలా పరిషత్ కార్యదర్శి ఇక్కడ వెల్లడించారు

రావులపాలెంలో ముఖ్యమంత్రి

అంబాజీపేట, అక్టోబరు 7 . కొత్తపేట తాలూకా ఉప్పల పంపింగ్‌స్కీం — ప్రారంభోత్సవం చేయడానికి వెడుతూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దారిలోని రావులపాలెం, గ్రామం వచ్చినప్పుడు సర్పంచ్ శ్రీ నిమిటే వాసులరాజు, శ్రీ మల్లిడి వెంకటరెడ్డి స్వాగతం చెప్పారు

అక్కడ జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ దేశ, రాష్ట్ర భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రజలు మంచి కోవాలనీ, దేవునిదయవల్ల వంటలు ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉన్నాయనీ అన్నారు అక్కడక్కడ, మెట్టప్రాంతాలలో మటుకు వర్షాలు లేక కొద్దిగా దెబ్బతిన్నాయనీ చెప్పారు "ఇప్పటివరకు పెద్దలు ఇచ్చిన అదరణ సహకారాలు ముందుముందుకూడా ఈయవలసినదిగా కోరుతున్నాను దేశంలోను, రాష్ట్రంలోను వివిధరంగాలలో అభివృద్ధి ఇంకా జరగవలసినది ఎంతేని వుంది. మనదేశం, ఇతర దేశాలపైన ఆధారపడవలసిన పరిస్థితులు తొలగిపోలేదు. ప్రణాళికలద్వారా స్వయం సమృద్ధి పొందితేనేకాని ఆ పరిస్థితులుపోవు. మన నిత్యజీవితావసర వస్తువులకు ఇతరులపై ఆధారపడితే మన గౌరవ మర్యాదలకు భంగకరం కనుక స్వయం సమృద్ధిని సాధించుకోవాలి మా శ్రద్ధకంటే ప్రజలశ్రద్ధ ఎక్కువ వ్యాయామాయాలు తెలిసిన వారు కనుక గతంలో సహకరించినట్లుగానే, సహకరించవలసినదిగా కోరుతున్నాను

"మీ మీ అవసరాలకు స్థానిక శాసనసభ్యుడు, ఇతరులు రాష్ట్రంలో కృషిచేస్తారు పెద్ద పెద్ద పనులకు కేంద్రంలో మంత్రి శ్రీ మూర్తి మనకు అండగా ఉంటారు" అని కూడా ముఖ్యమంత్రి అన్నారు (స్వ వి)

గుంటూరు జాదగృహాలపై పోలీసుదాడులు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 8 . గుంటూరు పట్టణ పోలీస్ డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె ఎన్ రామారావు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ రామమోహనరావు, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె సాంబశివమోహన్ గారల సహాయంతో మొన్నరాత్రి ఇక్కడి అరండల్‌పేట ప్రాంతంలో జాద, వ్యభిచారగృహాలపై దాడిచేశారు. 24 మంది జాదగాండ్రను, 7 గురు వ్యభిచారిణులను అరెస్టు చేశారు కొన్ని జాదపరికరాలను, రు 60ల వరకు నగదు స్వాధీనం చేసుకొన్నారు

క్షయ రోగుల నిరాహారదీక్ష

మంగళగిరి, అక్టోబరు 8 ఇక్కడ క్షయ ఆస్పత్రిలో రోగులకు రోజుకు రు 2 ల చొప్పున ఇస్తున్న భత్యాన్ని గతనెల 20 వ తేదీనుంచి రు 1—48 పైసలకు తగ్గించారనీ, ప్రభుత్వం తమ కోరికను మన్నించి తిరిగి రోజుకు రు 2 చొప్పున ఇప్పించాలని రోగులు కోరుతున్నారనీ, ఆస్పత్రి క్షయ రోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె రాధ తెలియజేస్తున్నారు

అక్టోబరు 10 వ తేదీలోగా ప్రభుత్వం ఈ సంగత్యంలో ఎలాంటిచర్య తీసుకొనకపోతే ఆస్పత్రిలోని రోగులందరూ ఆరోజు నుంచి నిరాహారదీక్షద్వారా తమ నిరసన తెలియజేస్తారని కూడా ఆయన పేర్కొన్నారు

కృష్ణాజిల్లాలో రు. 1 కోటి విలువగల వస్త్రాల నిల్వ

బందరు, అక్టోబర్ 8 . బందరు తాలూకాలో మాస్టరు వీవర్సు వద్ద సహకార సంఘములవద్ద ఈ తాలూకాలో యాభై లక్షల రూపాయల విలువ కలిగిన చేనేత బట్ట విడుదల కాక నిల్వ ఉన్నదని కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భట్ట కనూరస్వామి తెలిపారు బందరు తాలూకా కాక మిగిలిన తాలూకాలలో సహకారసంఘముల వద్ద మాస్టరు వీవర్సు వద్ద యాభై లక్షలరూపాయల ఖరీదు కలిగిన చేనేత బట్టవున్నది. ఈ పరిస్థితిలో సకాలములో నడుగులు మంజూరీలు ఇచ్చి పని చూపకుండా ఉన్నారు మజూరీలుకూడా తగ్గినవి ఈ కారణములవల్ల చేనేత పారిశ్రామికులకు నష్టకరమైన స్థితి ఏర్పడింది.

మచూరు ఒక సంవత్సరమునుండి, చేనేత పారిశ్రామిక సహకార సంఘములకు రావలసిన రిబేటు మొత్తం వత్తిడిలో వారు ఇంతవరకు పంజూరు చేయలేదు. కృష్ణాజిల్లాలో వున్న ప్రాథమిక సహకార సంఘములకు లక్ష రూపాయిలకు పైన రిబేటు రావలసి వున్నది.

స్టేటు బ్యాంకు ఉద్యోగులు

నిరసన వారం నిర్వహణకు నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 6 : హైదరాబాద్ సర్కిల్, విజయవాడ యూనిట్ స్టేట్ బ్యాంకు సూపర్వైజింగ్ ఉద్యోగుల సంఘం వారు బొంబాయిలోని ఫెడరేషన్ ఆదేశాను సారం యీనెల 8 వ తేదీనుండి నిరసనవారం జరపటానికి నిశ్చయించినట్లు సంఘ కార్యదర్శి శ్రీ ఎం. జి. కుల్‌కర్ణి ప్రకటిస్తున్నారు.

బాడీలు దించి యీ నిరసనవారం నిర్వహించబడుతుంది అధికారులతో జరిగిన సంప్రదింపులు విఫలం అయినందువల్ల యీ నిరసన వారం జరుపవలసి వచ్చిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

—o—

ఢిల్లీకి ఒరిస్సా కాంగ్రెసు ప్రతినిధివర్గం ప్రయాణం

భువనేశ్వర్, అక్టోబర్ 8 : కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో చర్చలు జరపటానికై ఒరిస్సా శాసనసభ కాంగ్రెసు పక్షానికిచెందిన త్రినళ్ళ సంఘం నేడు ఢిల్లీ బయలుదేరింది.

కస్తూరిబా స్మారక ఆస్పత్రి

లక్ష్మీపురం. చల్లపల్లి గ్రామీణుల విజ్ఞప్తి

బందరు, అక్టోబరు 8 కస్తూరిబా స్మారక ఆస్పత్రి ఏర్పాటు చేయవలసిందని కోరుతూ, లక్ష్మీపురం, చల్లపల్లి గ్రామీణులు ప్రభుత్వానికి నిన్న ఒక వినతిపత్రం సమర్పించారు ఈ ఆస్పత్రి నిర్మాణానికి సమారు 24 ఏళ్ల క్రితం రు 56 వేలు విరాళాలుగా వసూలు చేయటం జరిగింది.

ఆస్పత్రిని ఏర్పాటు చేయగలమంటూ 1942—45 లో విరాళాలు వసూలు చేసిన్నుడు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చవలసిందిగా గ్రామీణులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 . మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, ఆర్థిక మంత్రి శ్రీ హెగ్డే నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు)
శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ కర్నూలు జిల్లా

టెండరు నోటీసు నెం. 4/66-67

ఈ దిగువ మదింపరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు K—2 ఫారముకో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) సూపరింటెండింగు యింజనీరు వారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలోవారి కార్యాలయమునందు, తేదీ2—11—1966 సాయంత్రము4—00 గంటల వరకు తీసికొనబడును.

వరుస నెం	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారము ఖరీదు	కాంట్రాక్టు కాలపరిమితి
		రు.	రు. పై.	
1.	కుడిపార్శ్వమున్న P5 నుండి డాము పైటుకు మట్టి తోలుట.	3500	10—30	1½ మాసము
2.	లింగాల గట్టువద్ద కృష్ణానది గర్భ మట్టమును తగ్గించుటకు కాలువను త్రవ్వుట.	8000	10—30	1½ మాసము

టెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగు యింజనీరు వారి సర్వపత్ అసిస్టెంటు (శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా) వారికి పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచి మీద డ్రాఫ్టుగా గాని (లేక) సూపరింటెండింగు యింజనీరు వారి "P. W. III Other remmittances" ఖాతాకు శ్రీశైలం ప్రాజెక్టు డైరెక్టరుఆఫ్ అకౌంట్సు, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, వారిపేర చెల్లించి పదరు బ్యాంకు డ్రాఫ్టు (లేక) వలసు దరఖాస్తుతో పంపుకొనవలయును.

టెండరు ఫారములకు దరఖాస్తులు 24—10—66 తేది గాని లేక అంతకు లోపలగాని పంపుకొనవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 27—10—66 తేది తర్వాత ఆఫీసు నందు దొరుకును పోస్టు ద్వారా పంపబడవు

టెండరు ఫారముల ఖరీదు ఒక సర్వాయము చెల్లించిన పిమ్మట ఎట్టి పరిస్థితులలోను వాపస చేయబడదు.

షరా —1) శ్రీశైలం ప్రాజెక్టు రిటర్ యింజనీరు వారి కర్ణ రూ 50,000/—లు విలువ గల ధరావత్తు గల కంట్రాక్టర్లు పై ధరావత్తులో 2/5 వంతు చెల్లించుటకు అనుమతి యివ్వడమైనది

2) టెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు.

(సం) జె రాజారావు,
సూపరింటెండింగు యింజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిల్)

1965 లో బ్యాంకుల మందకొడి వ్యాపారం

రిజర్వుబ్యాంకు సమీక్ష పత్రం

బొంబాయి,అక్టోబర్9: స్టేట్‌బ్యాంకుతో సహా దేశంలోని షెడ్యూల్ బ్యాంకులు 1964 లోకంటే 1965 సంవత్సరం చేసిన వాణిజ్యం తక్కువ స్థాయిలో ఉన్నట్లు రిజర్వుబ్యాంకు నేడు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నది.

షెడ్యూలు బ్యాంకులడిపాజిట్లు 1964లో 346 7 కోట్లు విస్తరించగా 1965లో 334.9 కోట్లు విస్తరించాయి. అట్లాగే బుణాలు 1964లో 273 1 కోట్లు 1965 లో 248 1 కోట్లు రూపాయలు విస్తరించాయి.

1951లో బ్యాంకులన్నింటిలో కలిసి 908.47 కోట్ల రూపాయలు డిపాజిట్లు రూపంలో ఉండగా ఆ మొత్తం ఇప్పుడు 3073.36 కోట్ల రూపాయలు అయింది

ఆచార్య కృపలానీ స్వదేశ ప్రయాణం

తైపె, అక్టోబర్ 9 : భారత సహాయ సంస్థ అధ్యక్షుని హోదాలో కొమింగ్‌టాంగ్ చైనాలో వారం రోజులు పర్యటించిన పార్లమెంటు సభ్యుడు శ్రీ కృపలానీ నేడు హాంకాంగ్ మీదుగా స్వదేశానికి బయలుదేరారు.

ఆచార్య కృపలానీ నిన్న చాంగ్‌కైషేక్‌ను కలుసుకునిఆసియాలో పరిస్థితి గురించి చర్చలు జరిపారు.

అతి ప్రాచీనమైన భారత చైనాదేశాల సంస్కృతిని పరిరక్షించటం ఎంతో ముఖ్యమని తాయ్, శ్రీ చాంగ్ అంగీకరించినట్లు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ కృపలానీ అన్నారు.

భారత ప్రతినిధివర్గం కొమింగ్‌టాంగ్ చైనాలో జరిపే పర్యటనపై కమ్యూనిస్టు చైనా విమర్శ గురించి విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, ఇతర దేశాలను సంతర్పించరాదని కమ్యూనిస్టు చైనా తన విమర్శకు అర్థంలేదని అన్నారు.

—o—

బ్రిటిష్ పథకం : రష్యా వైముఖ్యం

న్యూయార్క్, అక్టోబరు 9 వియత్నామ్‌లో, శాంతి పునరుద్ధరణకు బ్రిటన్ మూడించిన షట్పూత్ర పథకాన్ని సమర్థించి బ్రిటిషు విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ నిన్న ఇక్కడ సోవియట్ విదేశాంగ మంత్రి అండ్రీగ్రోమికోతో చర్చించారు.

1954లో ఇండ

** క్రీడా రంగం **

మొయినుద్దౌలా క్రికెట్:

274 పరుగులకు హైదరాబాద్ బ్లూస్ ఔట్

హైదరాబాద్, అక్టోబరు 10. ఇక్కడ లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న మొయినుద్దౌలా క్రికెట్‌పోటీలో హైదరాబాద్ బ్లూస్‌జట్టు నేడు తన మొదటి ఇన్నింగ్స్‌లో 274 పరుగులకు ఆలవుట్ అయింది. విన్న సమయంకాలం తీరు ముగిసే సమయానికి ఈ జట్టు వాలుగు వికెట్లు నష్టానికి 191 పరుగులు సాధించింది.

అంతకుముందు 'ఇండియన్ స్టార్‌లెట్స్' జట్టు 421 పరుగులకు మొదటి ఇన్నింగ్స్‌లో అవుట్ అయింది. ఇప్పుడు ఇండియన్ స్టార్‌లెట్స్‌జట్టుకు బ్లూస్‌పై 147 పరుగుల ఆధిక్యత ఉన్నది.

హైదరాబాద్ బ్లూస్ స్కోరు వివరాలు: కపూర్ ఇంబదిర్—3 బెర్లియప్ప—17, జయకుమార్—82, అంజల్‌రాయ్ — 19, బాలకృష్ణ—47, మిత్రా—11 పటేల్—8 రామచంద్రన్—1 పాల్‌సింగ్—8 వెంకటరాఘవన్—34, సాబిర్‌ఖాన్—5, ఆదనపు పరుగులు—2 మొత్తం—274.

బాస్కెట్‌బాల్‌లో సర్వీసెస్ విజయం

మద్రాసు, అక్టోబర్ 10: ప్రీ ఆసియన్ బాస్కెట్ బాల్ పోటీలో సర్వీసెస్ జట్టు గుజరాత్ కైట్స్‌జట్టు ను 75—60 పాయింట్లతో వోడించి ఛాంపియన్‌షిప్‌ను సాధించుకున్నది. తద్వారా ఈ పోటీలో మొత్తం ఆరు మ్యాచ్‌లను గెలుచుకుని అది 12 పాయింట్లను సంపాదించుకున్నది అయిదు మ్యాచ్‌లను గెలుచుకున్న కైట్స్‌కు 10 పాయింట్లు (ద్వితీయస్థానం) ఆంధ్రప్రదేశ్‌కు (తృతీయ స్థానం) ఆరు పాయింట్లు వచ్చాయి.

బాంగ్‌కాక్ పోటీలకు భారత్ జట్టు ఎన్నిక

బాంగ్‌కాక్‌లో జరిగే ఆసియా బాస్కెట్ బాల్ పోటీలకు భారత్ తరపున పాల్గొనేందుకు ఈ క్రింది 16 మందిని ఎన్నికచేశారు.

సర్వజిత్‌సింగ్, సుర్జన్‌సింగ్, సురేంద్ర కుమార్, కుషిరామ్, గురుదయాల్‌సింగ్, (సర్వీసెస్) నరసింహారావు, అబ్బాస్, వాంటనీర్, మునుస్వామి, మాత్యూస్, అన్వల్‌ఖాన్(రైల్వేస్), అరవిందర్ సింగ్, వాంగ్రకాశ్ (ఆంధ్రప్రదేశ్), కె. జాగోపాల్, కె రఘునాథ్ (మైసూరు), జగ్ బ్రాధన్ (మద్రాసు, ప్రేమ్‌సింగ్ (పంజాబ్).

అక్టోబర్ 13, 14 తేదీలలో వాలీబాల్ సెలక్షన్ పోటీలు

హైదరాబాద్, అక్టోబరు 10 ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాద్‌లో పురుషులకు జూనియర్లకు, స్త్రీలకు వాలీబాల్ సెలక్షన్‌పోటీలు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం సంయుక్త కార్యదర్శి టి. సత్యయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అనుబంధ సంఘాలు తాము ఎంతమంది ఆటగాండ్రను పంపేది గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం రూమ్ నెం 1 శ్రీ లాల్‌బహదూర్ స్టేడియం' హైదరాబాద్‌కు వ్రాయాలి ఆటగాండ్రకు ఉచిత నివాస సౌకర్యాలు మాత్రమే కల్పిస్తారు. ఎన్నికలయిన ఆటగాండ్రు శిక్షణకోసం హైదరాబాద్‌లో ఉండవలసి ఉంటుంది వారి భోజన, నివాస వసతి ఖర్చులను సంఘం భరిస్తుంది.

సహకార బ్యాంకులకు ప్రత్యేక ఉద్యోగులు

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీరాజగోపాలనాయుడు హెచ్చరిక

విజయవాడ, అక్టోబరు 10 రాష్ట్రంలోని కొన్ని సహకార కేంద్రబ్యాంకుల పర్యవేక్షణకు ఎన్నికలు జరపడానికి ఒకులు ప్రత్యేక ఉద్యోగులను నియమించడం దురదృష్టకరమని రాష్ట్ర శాసనసభలో స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ సి రాజగోపాలనాయుడు విమర్శించారు ఈ విధంగా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తోందనీ, కాంగ్రెస్‌లో వచ్చిన విభేదాల ఫలితంగా ఒక పక్షంవారు మరోపక్షంవారిని అణచివేయడానికి గురిచేస్తున్నారనీ ఆయన అన్నారు. కారణాలు ఏవయినా, సహకార రంగంలో ప్రభుత్వ అధికారాన్ని అందిపెంచే చర్య అంటూ, ఎలాంటి పరిస్థితులలోను ఈ పద్ధతిని కొనసాగనియరాదనీ ఆయన అన్నారు

ఖాదీబోర్డులో ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్‌ను ప్రస్తావించి, ఈ సంవత్సరంలో 137 మందిని తీసివేశారనీ, వీరిలో చాలామందికి వీడ్కోలుకూడా గా పర్వీసున్నదనీ అన్నారు. ఇంతకాలం పర్వీస్‌వున్నా వారిందరినీ వోటీ అయినా లేకుండా తీసివేయడం విచారకరమనంటూ, పార్టీకి ప్రభుత్వ సంస్థలలో పనిచేసేవారికి హెచ్చరిక అన్నారు ఖాదీబోర్డులోని ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవలసినదిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor S Sambha Murti Phone: Vijayawada 3667 5320.

"ఇజం"లో నమ్మకంలేదు

జనసంఘ్ విధానంపై రాష్ట్రకార్యదర్శి వివరణ

రాజమండ్రి, అక్టోబర్10 భారతీయ జనసంఘానికి ఏ "ఇజం"లోను నమ్మకంలేదనీ, ఆహారసమస్యను పరిష్కరించడానికిగాని, దుర్భిక్షమణదారును గెంటివేయడానికి గాని ఏ "ఇజమూ" తోడ్పడకపోవడమే ఇందుకు కారణమనీ, ఆంధ్రప్రదేశ్ జనసంఘం కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. వెంకట్రామయ్య తెలిపారు

కలకత్తాలో జరిగిన భారతీయ జనసంఘ కార్యవర్గ సమావేశంలో పాల్గొని ఆయన ఇక్కడికి తిరిగివచ్చిన అనంతరము పత్రికా ప్రకట చేస్తూ తమ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే ప్రధానంగా జాతీయ సమస్యలను దృష్టిలో పెటుకుని ఆచరణాత్మక విధానంలో దేశ సమస్యలను పరిష్కరించగలదన్నారు.

తమ పార్టీ సప్తసూత్రాలు ఎన్నికల ప్రణాళిక పీఠికలో ఈ విషయాలను తమ పార్టీ స్పష్టం చేసిందంటూ, దేశరక్షణ నిమిత్తము అణ్వాయుధాలను, రాకెట్లను తయారు చేయడానికి పూనుకోవడం జరుగుతుం దన్నారు.

దేశానికి అత్యంత ప్రధానమైన సమైక్యతను ప్రస్తుత రాజ్యాంగం సాధించలేదంటూ దేశాన్ని "యూనిటరీ రాజ్యం"గా ప్రకటించి రాజ్యాంగాన్ని సవరించవలసి ఉన్నదన్నారు. అప్పుడు జాతి విద్రోహశక్తులనుఅరికట్టి సమైక్యతను కాపాడేందుకు తగిన శాసనాలను చేసే అవకాశం ఉంటుందన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు,ముస్లింలీగ్‌మినహా మిగతా శక్తులతో వర్తమానాలు చేసుకోవడానికి తమ పార్టీ కృషి చేయగల దన్నారు. అయితే కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా మూడవ పార్టీ ని నిలబెడించడానికి తమ పార్టీ సుముఖంగా ఉండగలదని, ఈ విషయంలో స్వతంత్ర, ఎస్ ఎస్ పి, పి ఎస్ పి పార్టీలతో జనసంఘం పొత్తు కుదుర్చుకోవచ్చునని భావించ బడుతోంది.

—o—

ప్రధాని ఇందిర బెంగాల్ పర్యటన

పిలిబురి, అక్టోబర్ 10: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చేనెలలో పశ్చిమబెంగాల్‌లో నాలుగు రోజులపాటు పర్యటిస్తారు

ప్రధాని మంత్రి డార్జిలింగ్ వెడుగూ, తిరిగి ఇక్కడ, అగి ఉత్తర బెంగాల్ విశ్వవిద్యాలయ స్థాపన ఉత్సవంలోను, బహిరంగసభలోను ప్రసంగిస్తారు.

12వ తేదీన డార్జిలింగ్‌లో పైనికుల సమావేశంలో ప్రసంగిస్తారు. 11వ తేదీన ప్రధానమంత్రికి పౌరసన్మానం జరుగుతుంది. 13వ తేదీన డార్జిలింగ్‌లోని హిమాలయ పర్వతారోహణ శిక్షణ సంస్థ సమావేశంలో ప్రసంగిస్తారు. ఈ సంస్థకు శ్రీమతి ఇందిర అధ్యక్షురాలు. ఈ సమావేశానంతరము శిక్షణ పొందుతున్న విద్యార్థుల పర్వతారోహణ ప్రదర్శనము ప్రధానమంత్రి తిలకిస్తారు.

అక్టోబరు 14వ తేదీన ఢిల్లీకి తిరిగి వస్తారు.



పాలకొండల్లో ఈ నెల 5 వ తేదీన శాసన సభ్యులు శ్రీ అడ్డాల సత్యనారాయణ గారికి జరిగిన సన్మానసభ సందర్భంలో తీసిన ఈ ఫోటోలో వేదికపై వున్నవారు వరుసగా శ్రీయుతులు అడ్డాల సత్యనారాయణమూర్తి (నిలబడి వున్నవారు) ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ తాళేటి పిరధుపులు, కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రభృతులు.

మహబూబ్‌నగర్ కళాశాల

12 న ముఖ్యమంత్రిచే శంఖుస్థాపన

మహబూబ్‌నగర్,అక్టోబర్10:మహబూబ్ నగర్ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 12వ తేదీన శంఖుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా జరిగే సభకు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారికూడా మాట్లాడతారు.

ఆ రోజుసాయంకాలం ఎన్.జి.ఓ. హోంకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోకూడ ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల కాంగ్రెసు దరఖాస్తు దారులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 10 రాష్ట్ర శాసనసభ సీట్లకు కాంగ్రెసు అభ్యర్థిత్వాలు కోరుతూ, జిల్లాలు—నియోజకవర్గాల వారీగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి దరఖాస్తులు అందజేసినవారిపేర్లు వివరాలు ఇవి

విశాఖపట్నంజిల్లా

రామకుమారిదేవి—మాడుగుల, శ్రీ తాడి సన్యాసినాయుడు—గజపతినగరం, శ్రీ కొమ్ము అప్పుడుదొర—భోగాపురం, శ్రీ కో. వెం. నాయుడు—భీమునిపట్నం, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — విజయనగరం, శ్రీ కొమ్మూరి అప్పలనాయుడు—శృంగవరపు కోట, శ్రీ అంకితం వెంకటభానోజీరావు—విశాఖపట్నం, శ్రీ ఇలకుర్తి సత్యనారాయణ—చోడవరం, మాడుగుల, శ్రీ రేవూరు కొండలరావు—చింతపల్లి, శ్రీ ఎ అన్నాజీరావు భీమునిపట్నం, శ్రీ పి. వి జి రాజు—విజయనగరం, శ్రీ సీహెచ్ శశిభూషణరావు- విశాఖపట్నం 2 శ్రీ వాసం సన్యాసి యుడు ఎలమంచిలి, శ్రీ టి ఎన్. ఎస్. రాజు విశాఖపట్నం 1. శ్రీ బోను సత్యనారాయణ—పరవాడ, శ్రీ జె రాజి భీమునిపట్నం, శ్రీ చెన్నా మార్యనారాయణ—పాయకారావుపేట.

శ్రీకాకుళంజిల్లా

శ్రీ పోతుల గున్నయ్య- పాతపట్నం, పాలకొండ, పార్వతీపురం, శ్రీ ముద్దాడ విజయవెంకటప్పనాయుడు — నరసన్నపేట, శ్రీ వడ్రంగి సత్యనారాయణ పట్నాయక్ పాందూరు, శ్రీ అడ్డాకుల లక్ష్మీనాయుడు—నాగూరు, శ్రీ చీకటి వరకురాంనాయుడు—పార్వతీపురం, శ్రీ కె ఎస్. అప్పలనాయుడు—పీపురువల్లి, శ్రీ మామిడి రాజగోపాలనాయుడు—పనుకూరు శ్రీ తెంటు లక్ష్మీనాయుడు—పనకూర శ్రీ పెద్దింటి రామస్వామి—లొద్దిబిలి పనకూరు, శ్రీ ఎం. తులసీదాస్—సోంపేట, శ్రీ బి. రాజయ్య—సాలూరు, శ్రీ పాలవలస వంగంనాయుడు—పనుకూరు, శ్రీ ఎం. సత్యనారాయణరాజు— పీపురువల్లి, పాందూరు, శ్రీమతి బండి లక్ష్మీనారాయణమ్మ—టెక్కలి

నెల్లూరు జిల్లా

శ్రీ రేబాల దశరథరామరెడ్డి—అల్లూరు, శ్రీ పి. వరదారెడ్డి—కావలి, శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులరెడ్డి—గూడూరు, శ్రీ పి సిద్ధయ్యనాయుడు- గూడూరు, శ్రీ టి పి పెచ్చయ్యచౌదరి—కందుకూరు, కొండపి, శ్రీ అల్లం కృష్ణయ్య—వెంకటగిరి శ్రీ పి. వెంకటరెడ్డి — కనిగిరి, శ్రీ క్రోవి రామయ్యచౌదరి—ఉదయగిరి, శ్రీ వెలుగోటి వెంకటశేష వరదరాజగోపాలకృష్ణ— యేర్పెడ,దర్శి,కోవూరు, సూళూరుపేట, శ్రీ ఎ ఆంజనేయులురెడ్డి—ఉదయగిరి. శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి—గూడూరు. శ్రీ వెన్నెలగంటి రామయ్య—నెల్లూరుపట్నం శ్రీ తిప్పారెడ్డి ఎల్లమందారెడ్డి—కావలి

చిత్తూరుజిల్లా

శ్రీ పి. ఎస్. గురవారెడ్డి— తిరుపతి,శ్రీమతి టి. ఎస్ అనసూయాదేవి- తంబళ్ళపల్లి, శ్రీ అట్మూరి బలరామిరెడ్డి—కాళహస్తి, శ్రీ పి. నారాయణరెడ్డి—పుత్తూరు శ్రీ ఎం ఎం రత్నం—పలమనేరు శ్రీ ఎస్ పి. వెంగళ్వరాయనాయుడు— చిత్తూరు, శ్రీ ఎన్. రాధాకృష్ణన్—పలమనేరు శ్రీ బి ఆర్నుగం—పేంపల్లి, శ్రీ వి. మునుస్వామప్ప— పేంపకేరి, శ్రీ పి. సింగారయ్య— సత్యవేడు, శ్రీ కిలారి గోపాలనాయుడు—..గరి, శ్రీ కె. పంజప్ప, —పేంపకేరి, శ్రీ ఎల్. వెంగంనాయుడు—పుత్తూరు శ్రీ టి. సి విశ్వనాథం—పీలేరు, వాణీసుందరమణి పుంగనూరు.

కడపజిల్లా

శ్రీ పుల్లగూర శేషయ్య—కడప, శ్రీ ఒంగోలు కొండయ్య—కోడూరు, శ్రీ రాజగోపాలరెడ్డి—లక్కిరెడ్డిపల్లి, శ్రీ బి రత్నపభాపతి—రాజంపేట, శ్రీ మునల వెంకటప్పయ్య—కోడూరు, శ్రీ దేవిరెడ్డి రామకృష్ణజీవారెడ్డి— పులివెందుల, శ్రీ రాజాలపల్లి రామసుబ్బారెడ్డి—ప్రొద్దుటూరు శ్రీ వేణుగోపాలరెడ్డి—లక్కిరెడ్డిపల్లి, పోజీమహమ్మద్ రహిమతుల్లా—కడప, శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి- బద్వేలు, శ్రీ పి. పార్థసారథి—రాయచోటి

కర్నూలుజిల్లా

శ్రీ యెడ్లుల నరసారెడ్డి—గిద్దలూర, శ్రీ డిప్పిలి పాండ రంగారెడ్డి—గిద్దలూరు, శ్రీ ఎం. శేషన్న—ద్రోణాచలం, శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి—కోయిలకుంట్ల, శ్రీ కర్నం లక్కిరాజు—పందికొట్కూరు, శ్రీ డి. గోవిందరావు—ఆలూరు, శ్రీ జి సుబ్బయ్య- నంద్యాల, శ్రీ డి. మనుస్వామి— కోడుమూరు, శ్రీ ఎస్ వాగ్దు ఆలూరు

అనంతపురంజిల్లా

శ్రీ ఎల్. చిన్నపరెడ్డి— రాయదుర్గం, శ్రీ టి పాపాసాహెబ్—గుత్తి, శ్రీ మంచాల భవారెడ్డి—గుత్తి, శ్రీ గుర్రం చినవెంకన్న—ఉరవకొండ, శ్రీ యూదాటి చలపతిరావు—కదిరి, శ్రీ ఆర్ మల్లాన్—గుత్తి, శ్రీ ఎర్ ఎం సిద్ధమహేశ్వరశర్మ—గుత్తి, శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి— హిందూపురం, శ్రీ జి వాగిరెడ్డి- పెనుకొండ శ్రీ ... రెడ్డి —గోరంట్ల, శ్రీ పి ...

కొత్త రైల్వే మండలం వల్ల ఉద్యోగులకు చిక్కులు

తొందరపాటు చర్యలు తీసుకోవలసివస్తుంది

సంఘ ప్రారంభోత్సవ సభలో విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 9: కొత్తగా ఏర్పాటైన దక్షిణ మధ్యరైల్వే సమర్థవంతంగా పని చేసేటట్లు చూచి మిగతా రైల్వే మండలాల వన్నిటికంటే ఇది అనువైనదని నిరూపించవలసిందిగా ఈ రైల్వే సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. మబరామయ్య ఉద్యోగులకు పిలుపు విజ్ఞప్తి చేశారు

సికింద్రాబాద్‌లోని (కాత్రబోయి గూడా) రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో దక్షిణ మధ్యన్న రైల్వే సిబ్బంది సంఘం ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన విజ్ఞప్తి చేశారు. (ఈ సంఘం రైల్వేసిబ్బంది సంఘాల జాతీయ సమాఖ్య, ఐ ఎన్ టి యు సి లకు అనుబంధ సంస్థ)

రైల్వే సిబ్బంది సంఘాల జాతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ టి. వి ఆనందం, మాతన సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ, ప్రభుత్వం స్వప్రయోజనాలకై కార్మికవర్గం సమైక్యతను దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. కార్మికవర్గం దేశానికి పరిపాలనా వ్యవస్థకు వెన్నెముక వంటిదనీ, వారి సంక్షేమానికి హానికరమైన చర్య ఏది తీసుకున్నా, దేశంలో అవ్యవస్థ, గందరగోళం ఏర్పడగలవని హెచ్చరిక చేశారు ఆర్థికంగా వెనుకబడి ఉండటం వల్ల కార్మికవర్గాలలో ఇదివరకేఅసంతృప్తివ్యాపించిందన్నారు

శ్రీ సుబ్బరామయ్య తమ ప్రసంగం కొనసాగిస్తూ, కొద్ది జీతాలు, అధిక ధరలు మూలంగాను, ఆకాశాన్ని అంటుతున్న ఇళ్ల అద్దెల మూలంగాను రైల్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని వివరించారు పని భారం ఎక్కువ కావడం వల్లను, ప్రమోషన్ అవకాశాలు చాలా తక్కువగా ఉండటం వల్లనూ కార్మిక సంక్షేమ సదుపాయాలు తగినంతగా లేకపోవటంవల్లను వారు బాధపడవలసి వస్తోందని తెలియజేశారు. కార్మికవర్గం సంక్షేమం అన్న పేరుతో జారీ అయిన వివిధ ఉత్తర్వులు అసమగ్రతకు అన్ని స్థాయిలలోనూ, అవినీతికి దారితీశాయన్నారు. అధికారులు నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో పడిపోయారనీ, అథవా ఏ నిర్ణయాన్ని అయినా తీసుకుంటే కార్మికులకు మితిమించిన శిక్షలు విధించడానికి అవి తోడ్పడ్డాయని తెల్పారు. విధులను వర్గీకరించడానికిగాను, పనిభారాన్ని అంచనావేయడానికిగాని తగుయంత్రాంగం లేకపోయినందుకు ఆయన విచారం వ్యక్తంచేశారు.

మాతన మండలం ఏర్పాటు సందర్భంగా విభజించబడిన కొన్ని డివిజన్లలోని సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు పోయినందుకు కూడా సంఘంఅధ్యక్షుడు ఆందోళన వ్యక్తంచేశారు. మధ్య, దక్షిణ రైల్వేలలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులను మాతన రైల్వే మండలానికి పంపడంవల్ల భాషా విషయకమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వారి పిల్లలకు చదువులు దెబ్బతిన్నాయని తెల్పారు. ఈ సమస్యలను పున. పరిశీలించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ సి హెచ్. వి. చలపతిరావు, సభికులకు స్వాగతం చెబుతూ మాతన మండలానికి వివిధ ప్రాంతాలనుంచి రప్పించబడిన ఉద్యోగులందరికీ తగు గృహవసతి సదుపాయాలు కల్పించవలసినదిగా అధికారులకు విజ్ఞప్తిచేశారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి సంఘం తలపెట్టిన కార్యక్రమాలు వివరిస్తూ నివేదిక సమర్పించారు.

చెకోస్లావాకియా విమర్శ

ప్రాగ్, అక్టోబరు 8: కమ్యూనిస్టుచైనా ప్రస్తుతంఅనుసరిస్తున్న విధానం మార్క్సిస్టు కమ్యూనిజానికి పూర్తిగా తిలోదకాలివ్వడమేనని చెకోస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతపత్రిక 'నోవామిసిల్'(నూతనదృక్పథం) నిశితంగా విమర్శించింది.

వర్క్స్ మేనేజరు శ్రీ ఇ రాజగోపాల్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఆయన చెప్పినట్లు ఉద్యోగుల అభినందనీయులే. అయితే మరికొంత శ్రమ తీసుకుని, పాత్రదారులు తమ తమ నటనను ఇంకా బాగా రిహార్సల్ చేసుకుని ఉంటే నాటకం ఇంకా రక్తికట్టేది. అక్కడక్కడా నటుల సంభాషణలు తడబడటం, సంభాషణ తారుమారుకావటం జరిగింది

డి వి సి. శ్రీ ప్రభాకరగుప్త మెకానికల్ ఇంజనీర్ శ్రీ వి. సుబ్బారావు, సి ఆర్ ఎఫ్‌సర్ శ్రీ అంజయ్య నటులను, నాటక ప్రదర్శనను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

దక్షిణ చైనాలో హరుణ దుర్భిక్షం

హాంగ్‌కాంగ్ అక్టోబరు 10

చైనాలో సంవన్నవంతమైనదిగా భావించబడుతున్న క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో గత మూడు మాసాలుగా తీవ్రమైన క్షామపరిస్థితి ఏర్పడినట్లు కాంటన్ రేడియో ప్రకటించింది

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రం చైనా దక్షిణంలో వున్నది.

రాష్ట్రంలో కరువు నివారణకు గాను అన్ని చర్యలను, పూర్తిగా సమీక్షించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాధికారులు ఉత్తర్వు చేసినట్లు కూడా కాంటన్ రేడియో తెలియజేసింది.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో మతాధికారుల కార్యక్రమమైన 'సాంస్కృతిక విప్లవాన్ని' తాత్కాలికంగావిరమించి, సహాయ కార్యక్రమాలలో రాజకీయ సంస్థలు పాల్గొనేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటికే సుమారు 50 లక్షల మంది గ్రామీణ ప్రాంతాలకువెళ్ళి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అయినప్పటికీ ఇంకా హెచ్చుమంది రెడ్ గార్డులు, విద్యార్థులు దుర్భిక్ష ప్రాంతాలకు వెళ్లాలని కాంటన్ రేడియో విజ్ఞప్తి చేసింది

నిత్యం సమ్యశ్యామలంగా వుండే క్వాంగ్‌టుంగ్ రాష్ట్ర భూములు బీడువారి పోయినవని కాంటన్ నుండి ఇక్కడకు వచ్చిన యాత్రికులు తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యార్థుల మహాసభ

ఈ నెల 22 న విజయవాడలో

విజయవాడ, అక్టోబరు 10 ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యార్థుల మహాసభ ఈనెల 22 న విజయవాడలో జరుగుతుంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగార్లు ఈ సభలో పాల్గొంటారు. ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల కళాశాలల విద్యార్థి ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారు.

నెహ్రూ—కెనడీ విద్యార్థి సాంస్కృతిక సంఘంవారు ఈ సభను నిర్వహిస్తున్నారు కళాశాల విద్యార్థులలో పరస్పరం సుహృద్భావం పెంపొందజేయడం, కళాశాలలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, వీటిలో పోటీలు, గెలుపొందినవారికి బహుమతి ప్రదానం వగైరా లక్ష్యాలతో ఈ సభను నిర్వహిస్తున్నట్టు ఈ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. జవార్జనరావు నేడొక ప్రకటన చేశారు.

ధాన్యాల దిగుమతి తప్పనిసరి

కేంద్ర వాణిజ్యమంత్రి స్పష్టీకరణ

కోయంబత్తూర్, అక్టోబర్10 దేశంలో నెలకొన్న క్షామ పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాల దిగుమతులు తప్పనవి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంసమర్థించారు. నల్లజెండా ప్రదర్శనలు 'బంద్'లు జరుపడం అర్థరహితమైన కార్యక్రమంగా ఆయన కంగారుమం బహిరంగ సభలో ప్రసంగిస్తూ విన్నవించారు.

దిగుమతుల కారణంగానే తాము గడ్డు కాలాన్ని ఎదుర్కొన గలుగుతున్నామన్నారు. లభ్యమవుతున్న వనరుల సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆహారోత్పత్తిని పెంపుచేయాలన్నారు

50 మందికిపైగా ద్రవిడ మున్నేట్ర కజగం వాలంటీర్లు నల్లజెండాల ప్రదర్శనం జరిపారు

నిజాం వంశీయులని హామీ దీక్ష

హైదరాబాద్, అక్టోబరు 10 రెండువందల కోట్ల రూపాయల షాహెబ్‌జాదానిధిపలన లాభం పొందుతున్న నిజాం వంశీయులు శ్రీయుతులు అహమ్మద్ సర్‌ఫరాజీ, అక్తర్ ఎజమ్‌లు తమ కోర్కెల సాధనకై అక్టోబరు 6నుండి మెక్కా మసీదు వద్ద అమరణ నిరాహార దీక్ష జరుపుతున్నారు.

1950 లో నైజాం నవాబు ఈ నిధిని ఏర్పాటు చేశారు

మాజీ నిజాం నవాబుల వంశీయుల క్షేమం కోసం ఏర్పాటు చేయబడిన యీ నిధిపలన 1000 మంది లాభం పొందుతున్నారు.

నిరాహారదీక్షకు కారణాలను ఒక ప్రతినిధి వివరిస్తూ యీ నిధి భారతీయ మారకంలో నిజాంనవాబు ఏర్పాటు చేసినప్పటికీ తమకు నెలభత్యం మారకంలో యిస్తున్నారని చెప్పారు. భారతీయ మారకంలోనే తమకు భత్యం యివ్వాలని కోరారు

ప్రస్తుతంవున్న వరల పెరుగుదలలవలన తమకు 40 శాతం కరువుభత్యం యివ్వాలని, 100 రూపాయలకంటే తక్కువ యిస్తున్న వారికి మరో వందరూపాయలు భత్యం యివ్వాలనిగూడా వారు కోరుతున్నారు.

గమనిక

హైకో ఫాబ్రిక్స్

దశరా ప్రత్యేక తగ్గింపు

తే 16—10—66 నుంచి గాక 10—10—66 తేది నుంచి అని గుర్తించగలరని ప్రార్థన.

హైదరాబాద్ హోండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కోఆపరేటివ్ అసోసియేషన్ లి, హైదరాబాద్.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులోఏమిజరుగుతోందనీ,మీపరిస్థితులెనవర్యను గురించిన్ని మీకు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పంపేరునూ, మీరువ్రాయు తేదీ, వేళవివరములనూ, పరిణామైన చిరునామాయునూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితముమూలంగా మేము గుణించి, మీకు కార్డువ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో,ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము,తీర్థయాత్రలు, వివాహము,స్త్రీ సుఖం, సంతానం,నిధినిక్షేపములు,లాటరీ,ఆకస్మికద్రవ్యలాభం మొదలగువానినిగురించిస్పష్టంగా మావివరీగావ్రాసి రు. 1—25 పైలకు మాత్రమువివీ గా పంపగలం. (వి.పి.వార్జీలు ప్రత్యేకం). దుష్ఫలగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మావూపీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A M P.)
Post Box No 86 JULLUNDUR CITY.

రష్యా, చైనాల అణ్వస్త్రదాడిని అమెరికా ఎదుర్కొనలేదట

—సైనిక నిపుణుల అభిప్రాయం

న్యూయార్క్, అక్టోబర్ 10 భవిష్యత్తులో కమ్యూనిస్టు చైనా గనుక అణ్వస్త్రదాడి చేయడం సంభవించినా, ఇటువంటి దాడినే ఒకవేళ సోవియెట్ యూనియన్ జరిపినా రక్షించుకునే సామర్థ్యం అమెరికాకు తగినంతగా లేదని సైనిక వ్యవహారాల నిపుణుల బృందం నిన్న ఇక్కడ వెల్లడించింది రాకెట్ విధ్వంసక సాధనాలను ఇతోధికంగా నిర్మించడం తగునా కాదా అన్న విషయమై ఈ నిపుణులు నిన్న ఇక్కడ ఏర్పాటుచేయబడిన టెలివిజన్ గోష్ఠిలో భిన్నాభిప్రాయాలు ప్రకటించారు.

అణ్వస్త్ర రక్షణ విధానంపై పరిశీలన జరిపి అమెరికా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రాండ్ కార్పొరేషన్ అధ